ఫోకస్ అనంత
Postal Registration No. ATP/83/2022-24
email : anantha.atp123@gmail.com
తెలుగు దిన పత్రిక
జనరల్ న్యూస్
మంగళవారం - 24 - జూన్ - 2025

సంపాదకీయం

# ఔషధాల తయారీలో నాణ్యత ప్రమాణాలు ముఖ్యం

## (విశ్లేషణ)

భారత్ నుంచి వచ్చే ఫార్మాస్యూటికల్స్‌తో సహా అనేక కేటగిరీల దిగుమతులపై 25% టారిఫ్ విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడం అనేక ప్రకంపనలకు దారితీస్తోంది. ఇలాంటి ప్రతీకార సుంకాలవల్ల భారత్‌లోని ఫార్మారంగానికి ఎదురయ్యే సమస్యలు ఎలా ఉన్నా అమెరికా ఆరోగ్య భద్రతా వ్యవస్థకే ఎక్కువ నష్టం కలుగుతుందని అనేక మంది నిపుణులు ఉదహరిస్తున్నారు. భారత్‌నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తుల్లో జనరిక్, భారీ డ్రగ్స్, వ్యాక్సిన్లు, కేన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమయ్యే బయోసిమిలర్స్ ఉంటాయి. అమెరికాలో ప్రిస్క్రైబ్ చేసిన సగానికి మించి జనరిక్ ఔషధాలు భారత్‌నుంచి ఎగుమతి అవుతున్నవే. భారత్, చైనా నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే అతి చవకైన జనరిక్ ఔషధాలవల్ల అమెరికా ఆరోగ్యభద్రతా వ్యవస్థ 2022లో 408 బిలియన్ డాలర్ల వరకు ఆదా చేయగలిగింది. భారత్‌కు చెందిన 50 బిలియన్ డాలర్ల ఫార్మా పరిశ్రమకు చెందిన సగానికి సగం ఎగుమతులు ప్రపంచం మొత్తం ఎగుమతుల్లో మూడో స్థానంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ నుంచి దిగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తులపై అత్యధిక సుంకాలు విధించడం కేవలం భారత ఔషధ కంపెనీలకే కాదు, అమెరికా ప్రజారోగ్య వ్యవస్థపై కూడా తీవ్ర పరిణామాల ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తోంది. అయితే ఈ పరిస్థితుల్లో భారత ఫార్మారంగం తాను ఉత్పత్తి చేసే ఔషధాల నాణ్యతలో ఎలాంటి కళంకం లేకుండా ఉన్నత ప్రమాణాలు పాటించవలసి ఉంది. గతంలో భారత్‌లో తయారైన ఔషధాలు రోగులపై దుష్పరిణామాలు కలిగిస్తున్నాయని విదేశాల్లో చెడ్డపేరు తీసుకొచ్చిన సంఘటనలు జరిగాయి. కామెరాన్, గాంబియా, ఉజ్బెకిస్థాన్ దేశాల్లో పిల్లల మరణాలకు భారత్ నుంచి వచ్చిన ఔషధాల వాడకమే కారణమైందన్న అప్రతిష్ఠ వచ్చింది. గాంబియాలో దగ్గు, జలుబునుంచి ఉపశమనం పొందడానికి వాడే సిరప్‌లతో 66 మంది చిన్నారులు మృత్యువాతపడడం సంచలనం కలిగించింది. భారత్‌లో ఓ కంపెనీ తయారు చేసిన సిరప్‌లే చిన్నారులను బలి తీసుకున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఈ సిరప్‌ల వల్లనే అనేక మంది కిడ్నీలు దెబ్బతిన్నాయని పేర్కొంది. అంతేకాదు ఈ మందుల దుష్ఫలితాలపై ఇతర దేశాలను కూడా హెచ్చరించింది. భారత్‌లోని హర్యానాలో మైడెన్ ఫార్మా స్యూటికల్స్ తయారు చేసిన సిరప్‌లే చిన్నారులను బలిగొన్నాయని సాక్షాత్తు ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ వెల్లడించడం చెప్పుకోతగ్గది. దీనిపై ఆనాడు భారత ప్రభుత్వం దర్యాప్తు చేపట్టి చిన్నారుల మృతికి కారణమైన సిరప్‌లను ఆ సంస్థ అసలు భారత్‌లోనే విక్రయించలేదని, కేవలం విదేశాలకు ఎగుమతి చేయడానికే తయారు చేశారని ప్రకటించింది. దీన్ని బట్టి విదేశాలకు భారత్ నుంచి ఎగుమతి అవుతున్న ఔషధాల్లో నాణ్యత ఎంత లోపభూయిష్టంగా ఉంటోందో వెల్లడవుతోంది. ఈ పరిస్థితుల్లో భారత్‌లో ఔషధాల తయారీ నాణ్యతపై దృష్టి కేంద్రీకరించవలసి ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం ట్రంప్ విధించిన 25% టారిఫ్‌ల ప్రభావ అవకాశాలను దేశీయ ఔషధ పరిశ్రమ అర్థం చేసుకుంటున్న తరుణంలోనే మరో కళంకం తెరపైకి వచ్చింది. ముంబై కేంద్రంగా ఉన్న ఏవియో ఫార్మాస్యూటికల్స్ విదేశాల్లో అక్రమంగా ఔషధాలను విక్రయిస్తోందని బయటపడడం, దీనిపై దర్యాప్తు ప్రారంభం కావడం ఆలోచించవలసిన అంశం. ఈ కంపెనీ పశ్చిమాఫ్రికా దేశాల్లో తమకు విక్రయించే లైసెన్సు లేకున్నా ఓపియాయిడ్స్ (నల్లమందు గసగసాల మొక్కలో లభించే సహజ పదార్థాల నుంచి ఉత్పన్నమయ్యే ఔషధాలు)ను ఎగుమతి చేస్తున్నట్టు బిబిసి పరిశోధనలో బయటపడింది. ఈ నివేదికతో నైజీరియా, ఘనా, కోటే డి ఐవోయిర్ తదితర దేశాల ప్రజారోగ్యవ్యవస్థల్లో ఆందోళన చెలరేగింది. ఏవియో సంస్థ టాపెంటాడోల్ అనే స్ట్రాంగ్ ఓపియాయిడ్‌తో, కండరాల సడలింపునకు వాడే ఔషధం కారిసోప్రోడాల్‌తో కలిపి తయారు చేస్తున్నట్టు బయటపడింది. ఈ మాత్రల దిగుమతులను నైజీరియా 2018లో నిషేధించిన తరువాత భారత్‌లో కూడా దీనిపై నియంత్రణ చర్యలు మరింత కఠినతరం చేశారు. అన్ని రకాల అనుమతులు లేని టాపెంటాడోల్, కారిసోప్రోడాల్ కాంబినేషన్ల ఎగుమతులకు క్లియరెన్స్ సర్టిఫికెట్లను ఫిబ్రవరి 21న ఇండియా డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఉపసంహరించింది. అనేక సంవత్సరాలుగా భారత్‌లో తయారవుతున్న ఔషధాలు విషపూరితమని అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అభ్యంతరాలు చెప్పడంతో విదేశాల్లో తిరస్కారం ఎదురైంది.ఔషధాల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, సమగ్రత లోపించిన డేటా, నిబంధనల ఉల్లంఘన ఫలితంగా ఔషధ ఉత్పతులు చెల్లుబాటు కావడంలేదు.

# ఇంజనీరింగ్ కోర్సుపై అనాసక్తి

### - ఆసక్తి చూపని విద్యార్థులు - తక్కువ ప్లేస్మెంట్ రేటే కారణం




దేశంలోని సాంకేతిక రంగంలో ఇంజినీరింగ్ విద్య అనేది చాలా కీలకం. ప్రపంచంతో పోటీ పడే విధంగా దేశ భవిష్యత్తును ఈ కోర్సులు తీర్చి దిద్దుతాయనటంలో ఎలాంటి సందేహమూ లేదు. అంతేకాదు.. కోర్సు పూర్తయిన తర్వాత విద్యార్థులు ఎక్కువ జీతాలతో ఉద్యోగాలను పొందేందుకు దారిని కూడా చూపిస్తాయి. అందుకే.. గత కొన్నేండ్ల క్రితం వరకు ఇంజినీరింగ్ కోర్సులకు డిమాండ్ ఎక్కువ. ఈ కోర్సుల్లో చేరటానికే విద్యార్థులు ఆసక్తి చూపేవారు.

న్యూఢిల్లీ : ప్రస్తుతం దేశంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. విద్యార్థుల ఆలోచన తీరు మారింది. ఒకప్పుడు ఇంజినీరింగ్ కోర్సుల్లో ఎన్రోల్మెంట్ ఎక్కువగా ఉండేది. ప్లేస్మెంట్ రేట్లు కూడా చక్కగానే ఉండేవి. అయితే, భారత్లోని ఇంజినీరింగ్ కాలేజీలలో మాత్రం ఎన్రోల్మెంట్, ప్లేస్మెంట్ రేట్లు తగ్గాయి. ఒకప్పుడు వెలుగువెలిగిన ఇంజి నీరింగ్ కోర్సులు.. ఇప్పుడు వెలవెలబోతున్నాయని విద్యావేత్తలు, నిపుణులు, విశ్లేషకులు చెప్తున్నారు. భారత్లో టెక్నికల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటర్ అయిన ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) సమాచారమూ ఇదే విషయాన్ని వివరిస్తుండటం గమనార్హం. దేశంలో ఇంజినీరింగ్ కోర్సులకు డిమాండ్ తగ్గిందనీ, గత కొన్నేండ్లుగా ఇదే పరిస్థితి ఉన్నదని ఏఐసీటీఈ డేటా వివరిస్తున్నది. ఒకప్పుడు అత్యంత ప్రతిష్టాత్మకమైన వృత్తి విద్యగా ఇంజినీరింగ్ కోర్సుకు మంచి గౌరవం, డిమాండ్ ఉండేది. అయితే, గత కొన్నేండ్లుగా మాత్రం ఈ కోర్సులో చేరేవారి సంఖ్య మాత్రం తగ్గిపోయింది. దేశవ్యాప్తంగా 2019-20 నుంచి 2023-24 మధ్య మూడువేలకు పైగా ప్రభుత్వ అనుబంధ, ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలలో 64 లక్షల సీట్లకు గానూ 45.50 లక్షల సీట్లు భర్తీ అయ్యాయి. దాదాపు రెండు లక్షల బీటెక్ సీట్లు అంటే 30 శాతం భర్తీ కాకుండా ఖాళీగానే ఉన్నాయి. ఇంజినీరింగ్ కోర్సుల వైపు విద్యార్థులు ఆసక్తి చూపకపోవటానికి గల ప్రధాన కారణం.. తక్కువ ప్లేస్మెంట్లేనని విద్యావేత్తలు, నిపుణులు చెప్తున్నారు. అలాగే, మంచి కెరీర్ను అందించే ఇతర కోర్సులూ అందుబాటులోకి రావటమూ ఈ పరిస్థితికి దారి తీసిందని అంటున్నారు. అంతేకాకుండా, అధిక ఫీజులు, కాలం చెల్లిన పాఠ్యాంశాలు, పలు ప్రయివేటు కాలేజీలలో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవటం వంటి అంశాలను ఇతర కారణాలుగా నిపుణులు వివరిస్తున్నారు.


ఏఐసీటీఈ మెంబర్ సెక్రెటరీ రాజీవె కుమార్ మాట్లాడుతూ.. ప్రయివేటు ఇన్స్టిట్యూట్లలో సీట్లు తరచూ ఖాళీగా ఉంటాయని అన్నారు. ప్రత్యేకించి గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ఉన్న సంస్థల్లో ఈ పరిస్థితి ఉంటుందని చెప్పారు. టైర్2, టైర్ 3 నగరాల్లో ఉపాధి అవకాశాలను కల్పించటం తాము పరిష్కరిస్తున్న సవాళ్లలో ప్రధానమైనదని వివరించారు. దీని ఫలితంగా విద్యార్థులు ఇంజినీరింగ్ అడ్మిషన్ల కోసం పెద్ద నగరాలకు వెళ్లటాన్ని నిరోధిస్తుందని చెప్పారు. ఫలితంగా.. ఈ నగరాల్లో ఉండే ఇంజినీరింగ్ కాలేజీలలోని సీట్లు భర్తీ అవుతాయని వివరించారు. సమస్యను పరిష్కరించటం కోసం.. బీటెక్తో పాటు బీబీఏ, బీసీఏ వంటి అదనపు ప్రోగ్రామ్లను ఆఫర్ చేస్తున్న గ్రామీణ ప్రాంతాల్లోని ఇన్స్టిట్యూషన్లను ప్రోత్సహించటానికి, కోర్ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ఏఐసీటీఈ స్కాలర్షిప్లను ప్రవేశపెడుతన్నదని రాజీవె కుమార్ చెప్పారు

### తగ్గిన ప్లేస్మెంట్లు

ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్లేస్మెంట్లు సవాల్గా మారాయి. దేశవ్యాప్తంగా 2019-20 నుంచి 2022-23 మధ్య దాదాపు 34.30 లక్షల మంది విద్యార్థులు అండర్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరారు. అయితే, 16.4 లక్షల మందికి, అంటే 47.7 శాతం మంది విద్యార్థులు మాత్రమే ప్లేస్మెంట్లో విజయం సాధించటం గమనించాల్సిన అంశం.

# డబుల్ ఇంజిన్ సర్కారు ఎలా ఉంటుందో చూపించాం

అమరావతి: డబుల్ ఇంజిన్ సర్కారు అధికారంలో ఉంటే ఎలా ఉంటుందో చూపించామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుఅన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. అన్నీ చేసేశామని చెప్పట్లేదని, ఊహించిన దానికంటే ఎక్కువే చేశామని తెలిపారు. ఏడాది పాలన సందర్భంగా అమరావతిలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం పదవి తనకు కొత్తకాదని.. నాలుగుసార్లు సీఎం అయినట్లు గుర్తు చేశారు. ప్రతిసారీ సమర్థంగా పరిపాలించి సుపరిపాలన అందించానన్నారు. "మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటాం. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలి. వైకాపా ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. మూడు రాజధానుల నమూనాతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది. మూడు ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. పోలవరం పూర్తయితే రాష్ట్రానికి నీటి సమస్య సమసిపోతుంది. 2022-23కు నీతిఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. వైకాపా హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారు.



అధికారంలోకి రాగానే వాటిపైనే సంతకం చేశా

అధికారంలోకి రాగానే నాలుగు సంతకాలు పెట్టాను. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. వైకాపా హయాంలో రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్థం చేశారు. వాటిని సరిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. 213 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నాం. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11,400 కోట్లు సాయం చేసింది. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తాం. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ పనులు జరుగుతున్నాయి. 'తల్లికి వందనం' హామీని పూర్తిగా నిలబెట్టుకున్నాం. అడ్మిషన్లు పూర్తయ్యాక ఒకటో తరగతి, ఇంటర్ విద్యార్థులకూ ఇస్తాం.

12.2 శాతం వృద్ధిరేటు సాధించాం

90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు ఇస్తున్నాం. సౌరశక్తి ఉత్పత్తి, వినియోగంపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. ఆదరణ కింద ఎస్సీలు, బీసీలకు అండగా ఉన్నాం. హంద్రీనీవాకు ఒకే ఏడాది రూ.3,800 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పర్యాటకానికి పరిశ్రమ హోదా కల్పించాం. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో నియోజకవర్గానికో కేంద్రం ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక ఆంత్రపెన్యూర్ రావాలి. అనేక కష్టాలున్నా.. 12.2 శాతం వృద్ధి రేటు సాధించాం. విజయవాడ, విశాఖ మెట్రోలకు అనుమతులు వస్తున్నాయి. మద్యం, ఇసుక విధానాలు కొత్తవి తెచ్చాం. ముందుకొచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చాం.

ముఠా తగాదాలు తుదముట్టించాం

రాయలసీమలో ముఠా తగాదాలు తుదముట్టించాం. వైకాపా హయాంలో గంజాయిని పెంచి పోషించారు. మేం వచ్చాక గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించాం. గంజాయి పండించినా, అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవు. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలంటే నావద్ద కుదరవు. మేం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు తీర్చాం. సమస్యలు అధిగమించేలా కార్యాచరణ తయారు చేస్తున్నాం. ప్రభుత్వ నిర్ణయాలను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చేయాలి. కొత్త రోడ్లు వేశాం. పాడైన రోడ్లకు మరమ్మతులు చేశాం. వచ్చే మూడేళ్లలో అమరావతిని ఒక స్థాయికి తీసుకెళ్తాం. ప్రారంభోత్సవానికి మళ్లీ మూడేళ్లలో రావాలని ప్రధాని మోదీని కోరాం.

బనకచర్లతో ఇబ్బందేం లేదు

గోదావరి మిగులు జలాలు రెండు రాష్ట్రాలూ వాడుకోవచ్చు. ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి. ఎంతగా వాడుకున్న 200 టీఎంసీలు మాత్రమే వాడుకోగలం. బనకచర్ల వద్ద ఎవరికీ ఇబ్బంది లేదు. గోదావరి జలాల వినియోగంతో 2 రాష్ట్రాలు బాగుపడతాయి. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తాం. కోస్తాంధ్రను ఆక్వా కల్చర్ హబ్‌గా మారుస్తాం. ప్రజలపై ధరల భారం పడకుండా ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తాం.

సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ధనవంతుడు ఇంకా ధనికుడు అవుతున్నాడు. పేదవాడు ఇంకా పేదరికంలోకి వెళు తున్నాడు. మనతో పుట్టినవాళ్లు ఇంకా పేదరికంలోనే ఉన్నారు. సమాజం అండతోపైకి వచ్చినవారు తిరిగి సమాజానికి ఇవ్వాలి. బిల్‌గేట్స్ తన సంపదలో 99శాతం తిరిగి సమాజానికి ఇస్తున్నారు. సరైన సమయంలో సరైన సాయం చేస్తే.. అనేక మంది పైకి వస్తారు. పీ-4ను ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో ధనికులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు భాగస్వాములు కావాలి. రూ.9.34 లక్షల విలువైన ఎంవోయూలు చేశాం. కంపెనీలు వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. పెట్టుబడిదారులకు వివిధ రకాల రాయితీలు ఇస్తున్నాం. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.

స్వర్ణాంధ్ర-2047 కోసం యంత్రాంగం సిద్ధం

స్వర్ణాంధ్ర-2047 అమలు కోసం యంత్రాంగం సిద్ధం చేశాం. ఏపీలో ప్రస్తుతం తలసరి ఆదాయం రూ.2.6 లక్షలు ఉంది. 2047 నాటికి మన తలసరి ఆదాయం రూ.55 లక్షలు కావాలి. యోగా డేను ఘనంగా నిర్వహించుకున్నాం. ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకుంటే మన పనులు కూడా ఆ దిశగా ఉంటాయి. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో జనాభా బాగా పెరుగుతోంది. మిగతా రాష్ట్రాల్లో పెరగడం లేదు. పిల్లలు భారం కాకూడదు.. వాళ్లను ఆస్తిగా పరిగణించాలి. ఇవాళ ఎక్కడ చూసినా చిన్న కుటుంబాలే కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల జీఎస్‌డీపీ తగ్గింది. ఒకసారి జీఎస్‌డీపీ పెరిగితే నిరంతరం రెవెన్యూ పెరుగుతుంది. 2029 నాటికి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ బాగా పెరగాలి.

### ఇదే జోరు కొనసాగిద్దాం

మారిన ఆహార అలవాట్లను పరిశీలించి పంటలు పండించాలి. ప్రకృతి సేద్యం ద్వారా పండించిన వాటికి మంచి ధర వస్తోంది. నియోజకవర్గాల అభివృద్ధికి ఎమ్మెల్యేలు, ఎంపీలు కృషి చేయాలి. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయుల్లో ప్రణాళికలు ఉండాలి. ప్రజాప్రతినిధులంతా పని చేయాల్సిందే.. తప్పించుకోవడం సాధ్యం కాదు. ప్రస్తుతం వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 503 సేవలు అందిస్తున్నాం. త్వరలోనే 703కి పెంచుతాం. ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్. ఈ ఏడాది చేసిన పనులను మరో నాలుగేళ్లు కొనసాగిద్దాం. మనిషికి తనకున్న శక్తిసామర్థ్యాలపై అనుమానం ఉంటుంది. కానీ, తెలివితేటలను ఆచరణలో పెడితేనే అద్భుతాలు జరుగుతాయి" " అని చంద్రబాబు అన్నారు.

# వాళ్లు 5 ఏళ్లలో సాధించలేనిది మేం ఏడాదిలో సాధించాం!

అమరావతి: జూన్ 4... రాష్ట్ర చరిత్రను మార్చిన రోజు, ప్రజాస్వామ్యం గెలిచిన రోజు... బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం గొప్పతనం ఏంటో మరోసారి తెలిసిన రోజు అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి పాలనకు ఏడాది నిండిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లోకేశ్ ప్రసందించారు. అందరూ కూటమి గెలిచింది, టీడీపీ గెలిచింది, జనసేన గెలిచింది, బీజేపీ గెలిచింది అంటున్నారు... గెలిచింది కూటమి కాదు గెలిచింది ప్రజలు అని స్పష్టం చేశారు. 94 శాతం స్ట్రైక్ రేట్.. 175కి 164 స్థానాలులతో ప్రజలు రికార్డులు బద్దలు కొట్టారు... చరిత్రను తిరగరాశారు... ఇది ప్రజా విజయం అని లోకేశ్ అన్నారు. వాళ్లు ఐదేళ్లలో సాధించలేనిది మనం ఏడాదిలో సాధించాం. అన్ని సమస్యలు పరిష్కరించేసాం అని నేను చెప్పడం లేదు. ఇంకా చెయ్యాల్సింది ఎంతో ఉంది. గత ప్రభుత్వానికి వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు పట్టింది. మన చంద్రన్న కేవలం ఒకే ఒక్క సంతకంతో పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచారు. దేశంలో ఏ రాష్ట్రము 4 వేల పెన్షన్ ఇవ్వడం లేదు. దివ్యాంగులకు 6 వేలు, పూర్తిగా బెడ్ కే పరిమితం అయితే 15 వేలు ఇస్తున్నాం. 67,27,164 మంది విద్యార్థులకు తల్లికి వందనం అమలు చేసాం. 8745 కోట్లు తల్లుల ఖాతాల్లో వేసాం. మొదటి తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం లో చేరే విద్యార్థులకు త్వరలోనే పథకాన్ని అమలు చేస్తాం.

### అరాచకపాలనపై తిరుగుబాటు... ప్రజలకు స్వేచ్ఛ

ఐదేళ్లు అరాచక పాలన సాగింది. ప్రశ్నిస్తే లాఠీ దెబ్బలు, కేసులు, అరెస్టులు. విధ్వంస పాలన పై ప్రజలు తిరగబడి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నారు. సుపరిపాలనలో మనం తొలి అడుగు వేసాం. ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వారు ప్రజా ప్రభుత్వం ఏడాదిలో ఏం సాధించింది అని అడుగుతున్నారు. నేను వారికి సూటిగా సమాధానం చెప్పాలి అనుకుంటున్నా. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు ప్రశాంతత వచ్చింది. ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజల మొఖంలో చిరునవ్వు వచ్చింది. ప్రజా సంఘాలకు ప్రశ్నించే హక్కు వచ్చింది. నియంత పాలన నుండి ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చింది.

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఫ్రీ బస్

గత ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చే అన్న క్యాంటిన్లు మూసేసారు. ప్రజా ప్రభుత్వం 203 అన్న క్యాంటిన్లు తిరిగి ప్రారంభించింది. దీపం పథకం ద్వారా కోటి సిలిండర్లు ఉచితంగా మహిళలకు అందజేశాం. గత ప్రభుత్వం ఒక్క డిఎస్సి పోస్టు కూడా భర్తీ చెయ్యలేదు. ప్రజా ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేస్తూ మెగా డిఎస్సి నిర్వహిస్తున్నాం. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆగష్టు 15న మహిళలకు ఫ్రీగా బస్సు ప్రయాణం అమలుచేస్తాం. గత పాలకులు ప్రజల ఆస్తులు కొట్టేయడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొస్తే దానిని మన ప్రజా ప్రభుత్వం రద్దు చేసింది. గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేస్తే మన ప్రజా ప్రభుత్వం చెత్త పన్ను ఎత్తేసింది.

పేదరికంలేని సమాజం బాబు లక్ష్యం

పేదరికం లేని సమాజం చూడాలనేది చంద్రబాబు గారి లక్ష్యం. పీ4 కాన్సెప్ట్ తీసుకొచ్చారు. సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వడమే పీ4. బంగారు కుటుంబాలకు చేయూత అందిస్తున్న మార్గదర్శులకు నా ధన్యవాదాలు. పవనన్న ఆధ్వర్యంలో పంచాయతీలకు స్వాతంత్ర్యం వచ్చింది. పంచాయితీలకు వెయ్యి కోట్లు నిధులు విడుదల చేసాం. రైతుల నుండి 56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం, 13,600 కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో పెట్టిన 1700 కోట్ల బకాయిలు కూడా మనమే తీర్చాము. పొగాకు, మిర్చి, కోకో రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకుంటుంది ప్రజా ప్రభుత్వం. డబుల్ ఇంజిన్ సర్కార్ మన పవర్. ప్రధాని నరేంద్ర మోదీ గారు రాష్ట్రం అడిగిన ప్రతి కోరిక తీరుస్తున్నారు. గత ప్రభుత్వం నాశనం చేయాలనుకున్న అమరావతిని డబుల్ స్పీడ్ తో పట్టాలెక్కించాం, 60వేల కోట్ల విలువైన పనులు ప్రారంభించాం. రాజధానికి 15వేల కోట్లు, పోలవరానికి 12వేల కోట్లు ఇచ్చారు ఏడాదిలోనే పోలవరం పనులు 8శాతం పూర్తి చేశాం, విశాఖ స్టీల్ ప్లాంట్ కి 11,500 కోట్లు సాయం అందించారు. ఓర్వకల్లు, కొప్పర్తి నోడ్ ల అభివృద్ధికి 5వేలకోట్లు ప్రకటించారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు సహకరించారు. కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటు కు సహకరిస్తున్నారు. ఐదేళ్ల లో గత ప్రభుత్వం సాధించలేనివి ప్రజా ప్రభుత్వం ఏడాదిలో సాధించింది. డబుల్ ఇంజన్ సర్కారు వల్లే ఇవన్నీ సాధ్యమయ్యాయి.

విద్యాశాఖలో సంస్కరణలు


విద్యా శాఖ మంత్రిని నా శాఖ లో సంస్కరణలు తెస్తున్నా. రాజకీయాలకు అతీతంగా విద్య వ్యవస్థ ఉండాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యం. గత పాలనలో ఫోటోలు రంగుల పిచ్చి మీరంతా చూసారు. యూనిఫామ్ దగ్గర నుండి చిక్కీ వరకూ పార్టీ రంగులు, ఫోటోలు. ఫీజు రీయింబర్స్మెంట్ నుండి చిక్కీల వరకూ 6500 కోట్ల బకాయిలు నా నెత్తి మీద పోయారు. బకాయిలన్నీ క్రమ పద్దతిలో చెల్లిస్తున్నాం. మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ గారి పేరు పెట్టాం. స్టూడెంట్ కిట్ కి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరు పెట్టాం. గత ప్రభుత్వ పాలనలో 1200 స్కూళ్లు వన్ క్లాస్ ... వన్ టీచర్ ఉంటే ఇప్పుడు 9800 స్కూల్స్ లో వన్ క్లాస్... వన్ టీచర్ పెంచాం. ఉద్యోగస్తులు ప్రభుత్వానికి గుండెకాయ. సీఎస్ గారి దగ్గర నుండి క్షేత్ర స్థాయిలో పనిచేసే చిన్న ఉద్యోగి వరకూ గత ఏడాది కాలం కష్టపడి పనిచేసారు. ప్రభుత్వ ఉద్యోగస్తులందరికీ హ్యాట్సాఫ్. ముఖ్యంగా నా టీచర్లు పూర్తి స్థాయిలో నాకు సహకారం అందించారు. గత ప్రభుత్వం ఉద్యోగస్తులను ఎలా అవమానించారో అందరూ చూసాం. ఉపాధ్యాయులను మద్యం షాపుల ముందు క్యూ లైన్ కంట్రోల్ చెయ్యమని నిలబెట్టారు. జీతం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. అనేక హామీలు ఇచ్చి ఉద్యోగస్తులను గత ప్రభుత్వం మోసం చేసింది. ఇప్పుడు ఏదైనా సమస్య వస్తే కూర్చొని మాట్లాడుకుంటున్నాం.

ప్రజలకు చేరువగా ఉండండి!

దేవుడు కూడా అన్ని సమస్యలు తీర్చలేడు. అవకాశం ఉన్నంత వరకూ సమస్యలు పరిష్కరిస్తున్నాం. గత ప్రభుత్వం పెట్టి పోయిన బకాయిలు చెల్లిస్తున్నాం. ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగస్తుల సహకారం ఎంతో అవసరం. నేను 65 ప్రజా దర్బార్లు నిర్వహించాను. ప్రతి రోజు ప్రజల్ని కలుస్తున్నాను. ఆ ఫైల్స్ అన్ని మంత్రులకు ఇచ్చి రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రభుత్వ అధికారులు కూడా ప్రజలకు మరింత దగ్గర అవ్వాలి. అనేక సమస్యలతో వారు మీ దగ్గరకు వస్తారు. వారిని ఆప్యాయంగా పలకరించి సమస్య పరిష్కారం కోసం కృషి చేయండి. ఉద్యోగస్తులు తలుచుకుంటే స్వర్ణాంధ్ర ఖచ్చితంగా సాధ్యం అవుతుంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒకటి గుర్తుపెట్టుకోవాలి. గత పాలకుల అహంకారం, అరాచకంతో 151 - 11 అయ్యింది. కాలర్ ఎగరేసి తిరగడం కాదు, ఒళ్లు దగ్గర పెట్టుకొని ప్రజల కోసం నిరంతరం పనిచేయాలని మంత్రి లోకేశ్ అన్నారు.

ఫోకస్ అనంత
Postal Registration No. ATP/83/2022-24
email : anantha.atp123@gmail.com
తెలుగు దిన పత్రిక


# ఇరాన్ యుద్ధవిమానాలు, స్థావరాలపై ఇజ్రాయిల్ వైమానిక దాడి



టెల్ అవీవ్ : ఇరాన్ యుద్ధవిమానాలు, స్థావరాలపై ఇజ్రాయిల్ వైమానిక దాడులు చేపట్టింది. సోమవారం ఉదయం పశ్చిమ, తూర్పు మరియు మధ్య ఇరాన్‌లోని సుమారు ఆరు యుద్ధ విమాన స్థావరాలపై వైమానికదాడులు నిర్వహించినట్లు ఇజ్రాయిల్ సైన్యం (ఐడిఎఫ్) తెలిపింది. టెహ్రాన్‌లోని మెహ్రాబాద్, మషద్, డెజ్‌ఫుల్ విమానాశ్రయాలను లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంది. ఇంధనం నింపుకునే విమానం, ఎఫ్-14, ఎఫ్-5 మరియు ఎహెచ్-1 యుద్ధవిమానాలపై దాడి చేసినట్లు ఐడిఎఫ్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇరాన్‌లోని క్షిపణి నిల్వ సామర్థ్యాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. పశ్చిమ ఇరాన్‌లోని కెర్మాన్‌షా ప్రాంతాన్ని 15కి పైగా యుద్ధ విమానాలు తాకాయని, ఇజ్రాయిల్ భూభాగం వైపు లక్ష్యంగా ఉన్న అనేక ఉపరితలం నుండి ఉపరితలం క్షిపణి ప్రయోగ మరియు నిల్వ సామర్థ్యాలను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. "ఇరాన్ పాలక సైనిక సామర్థ్యాలను తగ్గించేందుకు, ఇరాన్ గగనతలంపై ఆధిపత్యాన్ని సాధించడానికి, ఇజ్రాయిల్‌ను రక్షించేందుకు ఐడిఎఫ్ తన ప్రయత్నాలను కొనసాగిస్తోంది" అని ఐడిఎఫ్ టెలిగ్రామ్‌లో పేర్కొంది. ఇంధనం నింపే విమానం మరియు ఇరాన్‌కు చెందిన ఎఫ్-14, ఎఫ్-5, ఎహెచ్ -1 విమానాలను కచ్చితత్వంతో దాడి చేసినట్లు ఎక్స్‌లో పేర్కొంది. దెబ్బతిన్న రన్‌వేలు, భూగర్భ బంకర్ల చిత్రాలను జత చేసింది. ఇరాన్ యుద్ధ విమానాలు ఇజ్రాయిల్‌పై ప్రయోగించేందుకు ఉద్దేశించినవని ఐడిఎఫ్ తెలిపింది.

# "నువ్వు విమానం నడపడానికి సరిపోవు.. వెళ్లి చెప్పులు కుట్టుకో" - ఇండిగోలో కుల వివక్ష




న్యూఢిల్లీ : ఇండిగో సంస్థలో కులవివక్ష బుసలు కొట్టింది. కులం పేరుతో ముగ్గురు సీనియర్ అధికారులు తనను అవమానించినట్లు 34 ఏళ్ల పైలెట్ ఒకరు కేసు నమోదు చేశారు. విమానం నడిపేందుకు సరిపోనని, చెప్పులు కుట్టుకోవాలని తీవ్రంగా అవమానించినట్లు తెలిపారు. పైలెట్ ఫిర్యాదుతో ఇండిగో అధికారులు తపస్ డే, మనీష్ సాహ్నిప మరియు కెప్టెన్ రాహుల్ పాటిల్‌లపై ఎస్‌సి,ఎస్‌టి (అత్యాచారాల నిరోధక చట్టం) కింద ఎఫ్‌ఐఆర్ నమోదైంది. పైలెట్ మొదట బెంగళూరు పోలీసులను సంప్రదించాడు. పైలెట్ ఫిర్యాదు మేరకు అక్కడి పోలీసులు జీరో ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. అనంతరం ఈ ఎఫ్‌ఐఆర్‌ను ఇండిగో ప్రధాన కార్యాలయం ఉన్న గురుగ్రామ్‌కు బదిలీ చేశారు. శిక్షణా పైలెట్ ఏప్రిల్ 28న ఇండిగో గురుగ్రామ్ కార్యాలయంలో జరిగిన సమావేశాన్ని తన ఫిర్యాదులో ప్రస్తావించారు. 30 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో "నువ్వు విమానం నడిపేందుకు తగినవాడివి కాదు. వెనక్కి వెళ్లి చెప్పులు కుట్టుకో. ఇక్కడ వాచ్‌మెన్‌గా ఉండేందుకు కూడా నీకు అర్హత లేదు" అని అవమానించినట్లు పేర్కొన్నారు. తనను రాజీనామా చేయమని బలవంతం చేయడమే ఈ వేధింపుల లక్ష్యమని తెలిపారు. ఎస్‌టి వ్యక్తిగా తనను కించపరిచే లక్ష్యంతో అవమానకర వ్యాఖ్యలు చేశారని అన్నారు. అన్యాయంగా జీతంలో కోతలు విధించడం, బలవంతంగా తిరిగి శిక్షణా తరగతులకు పంపించడం, హెచ్చరికల లేఖల ద్వారా తాను వృత్తిపరమైన వేధింపులకు గురయ్యానని తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు, ఇండిగో నైతిక విలువల కమిటీకి ఫిర్యాదు చేపశారని అన్నారు. కానీ ఎటువంటి చర్య తీసుకోలేదని అన్నారు. చివరికి వేధింపులు తట్టుకోలేక పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని అన్నారు. ఈ ఘటనపై ఇండిగో ఇంకా స్పందించలేదు.

# నక్సల్స్ ఏరివేతను రాజకీయం చేయొద్దు : సచిన్ పైలట్



రాయ్ పూర్ : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన యాంటీ నక్సల్ ఆపరేషన్స్‌ని రాజకీయం చేయొద్దు అని కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ అన్నారు. నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాలను మరింత సమర్థంతంగా, పారదర్శకంగా ఉండాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. ప్రస్తుతం సచిన్ పైలట్ చండీగఢ్‌కి ఆ పార్టీ ఇంఛార్జిగా వ్యవహరిస్తున్నారు. రెండురోజులపాటు ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతల సమావేశాలు జరగనున్నాయి. ఈ సందర్భగా ఆయన సోమవారం చండీగఢ్‌కి చేరుకున్నారు. రాయ్ పూర్‌లో స్వామి వివేకానంద విమానాశ్రయం వెలుపల విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ ఎప్పుడూ హింసకు, తీవ్రవాద చర్యలకు వ్యతికంగా ఉంటుంది. దేశాన్ని, రాష్ట్రాన్ని సురక్షితంగా ఉంచడానికి మన నాయకులు తమ ప్రాణాలను త్యాగం చేశారు. తీవ్రవాదాన్ని అంతం చేయడానికి కచ్చితంగా ప్రభావవంతమైన చర్య తీసుకోవాలి. ఆ చర్య కూడా పారదర్శకంగా జరగాలి. కానీ దానిని రాజకీయం చేయకూడదు' అని ఆయన అన్నారు. కేవలం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోనే నక్సలిజాన్ని అంతం చేయడం కాదు. ఇతర రాష్ట్రాల్లో కూడా నక్సలిజాన్ని అంతం చేయాలి. దీనికి అందరూ కలిసి రావాలని సచిన్ పిలుపునిచ్చారు. నక్సలిజాన్ని అంతం చేయడానికి ముందు చర్చలు జరపాలి. ఆ చర్య కూడా పారదర్శకంగా జవాబుదారీగా ఉండాలి. ఏది జరిగినా ప్రజలకు ప్రయోజనం దక్కాలి. ఈ చర్యలు కేవలం మాటలకే పరిమితం కాకుండా.. క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా చూడాలి అని ఆయన అన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో రెండురోజులపాటు జరగనున్న సమావేశాల్లో నక్సలిజానికి వ్యతిరేకంగా భవిష్యత్తు కార్యాచరణపై చర్చించడం జరుగుతుంది. ఆ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాము అని ఆయన అన్నారు.

# ఇరాన్‌పై అమెరికా దాడిని ఖండించిన కాంగ్రెస్



న్యూఢిల్లీ : శనివారం రాత్రి ఇరాన్ మూడు అణు కేంద్రాలపై అమెరికా జరిపిన దాడిని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఖండించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం, ఇరాన్‌తో చర్చలు కొనసాగించాలన్న అమెరికా ఇచ్చిన పిలుపును అపహాస్యం చేసిందని కాంగ్రెస్ పేర్కొంది. అమెరికా దాడులను మోడీ ప్రభుత్వం ఖండించకపోవడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శించింది. ఇరాన్‌తో తక్షణమే దౌత్యపరమైన చర్చలు జరపాలని, ఇప్పటివరకు ప్రదర్శించిన దానికంటే.. ఇంకా ఎక్కువ నైతిక ధైర్యాన్ని ప్రదర్శించాలి అని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి జైరాం రమేష్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ సందర్భంగా మోడీ గాజాలో జరుగుతున్న మారణహోమంపైనా.. మాట్లాడకపోవడం.. మౌనం వహించడం తగదని ఎక్స్ పోస్టులో జైరాం రమేష్ అన్నారు.

# ఇరుకున పడ్డ ఇరాన్!



## పరిమిత ఆప్షన్లతో పట్టుసాధిస్తుందా?

## చైనా, రష్యా ప్రత్యక్షంగా సాయం చేస్తాయా?

## హెజ్‌బొల్లా, హమాస్, హౌతీ, మిలీషియాలు మద్దతిస్తాయా?

## అమెరికా జోక్యంతో ఇరాన్ ముందున్న మెరుగైన మార్గాలెన్ని?

అగ్రరాజ్యం అమెరికా సైతం తమపై కత్తికట్టడంతో ఇప్పుడు ఇరాన్ తాడోపేడో తేల్చుకోవాల్సిన తరుణమొచ్చింది. అయితే ఈ కష్టకాలంలో కాడెత్తేయకుండా కడదాకా తమకు తోడుగా నిలిచే నిజమైన నేస్తలెందరో ఇప్పుడు ఇరాన్ లెక్కబెట్టుకుంటోంది. యుద్ధంలో పైచేయి సాధించేందుకు పనికొచ్చే ప్రత్యామ్నాయాలు ఎన్ని ఉన్నాయో బేరీజువేసుకుంటోంది. ఇజ్రాయెల్, అమెరికాలకు దీటుగా చైనా, రష్యా ఏమేరకు తనకు సైనిక సాయం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఇస్తాయోనని ఇరాన్ సమీక్ష జరుపుతోంది. హొర్ముజ్ జలసంధి మీదుగా చమురు నౌకల రాకపోకలను అడ్డుకుంటే తనకు ఒనగూరే లాభమెంతో లెక్కేసుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఇరాన్ ముందు ఆప్షన్లు ఎన్ని అనే అంశం ప్రధానంగా అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.

### హొర్ముజ్ జలసంధిని ఆపేస్తే?

సముద్రం ద్వారా రావాణా అయ్యే చమురులో దాదాపు 25 శాతం ఈ హొర్ముజ్ జలసంధి ద్వారానే సరఫరా అవుతోంది. కేవలం 33 కిలోమీటర్ల వెడల్పుండే ఈ జలమార్గం గుండా చమురు, సహజవాయువు రవాణా నౌకలను అడ్డుకుంటే ప్రపంచవ్యాప్తంగా ధరలు పెరిగే ప్రమాదం పొంచి ఉంది. పెట్రోల్, డీజిల్ ధరల మంటలు పైకి ఎగిస్తే ప్రపంచార్థికం దెబ్బతినడం ఖాయం. ఈ భయాలను బూచిగా చూపి తమపై దాడులను ఆపాలని అమెరికా, ఇజ్రాయెల్ కూటమి దేశాలను ఇరాన్ హెచ్చరించే వీలుంది. వేగంగా దూసుకెళ్లే బోట్ల ద్వారా వేలాదిగా మెరైన్ మైన్(సముద్ర మందుపాతర)లను జలసంధి మార్గంలో ఇరాన్ మొహరించిందనే వార్తలు వెలువడ్డాయి. వీటిలో నిజమెంతో ఎవరికీ తెలీదు. అదే నిజమైతే నౌకలు అటు వెళ్లేందుకు వణుకుతాయి.

### పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలపై ముప్పేట దాడి?

అమెరికా భూభాగం నుంచి నేరుగా దాడులు చేయడం కష్టం. పశ్చిమాసియాలో దశాబ్దాలుగా తిష్టవేసి ఏర్పాటుచేసుకున్న సమీప స్థావరాల నుంచే అమెరికా దాడిచేయగలదు. కువైట్, బహ్రెయిన్, ఖతార్, యుఏఈలోని అమెరికా వైమానిక స్థావరాలపై ఇరాన్ మెరుపుదాడులు చేసి ప్రతిదాడులను నిలువరించవచ్చు. ఈ భయంతోనే అమెరికా ఇప్పటికే ఒకటి, రెండు స్థావరాల నుంచి యుద్ధవిమానాలను వేరేచోటుకు తరలించినట్లు ప్రైవేట్ శాటిలైట్ తాజా చిత్రాలతో స్పష్టమైంది. అమెరికా గడ్డపై తమ మద్దతుదారుల ద్వారా పేలుళ్లు జరిపి మారణహోమం సృష్టించే ఛాన్సుంది. అందుకే ఈ విషయంలో అమెరికా ఇప్పటికే అప్రమత్తమై పలు ప్రధాన ప్రాంతాల్లో నిఘాను కట్టుదిట్టంచేసిందని వార్తలొచ్చాయి.

### పెంచిపోషించిన సాయుధ సంస్థల సాయంతో..

గాజాలో హమాస్, లెబనాన్‌లో హెజ్‌బొల్లా, యెమెన్‌లో హౌతీ రెబల్స్, ఇరాక్‌లో మిలీషియా సంస్థలకు ఆర్థిక, ఆయుధసాయం చేసి ఇరాన్ తన పరోక్ష సైన్యంగా తీర్చిదిద్దుకుంది. వీటిని ఒకరంగా ప్రతిఘటన దళంగా పేర్కొంటారు. అయితే 20 నెలలుగా ఇజ్రాయెల్‌తో పోరాడి హమాస్ తన అగ్రనాయకత్వాన్ని కోల్పోయి ఒకరకంగా అలసిపోయింది. హెజ్‌బొల్లా ఉగ్రసంస్థ పోరాడే వీలుంది. ఇరాన్‌తో కలిసి నడుస్తామని మూడ్రోజుల క్రితమే హౌతీ తిరుగుబాటుదారులు ప్రకటించారు. ఎర్రసముద్రంలో విదేశీ చమురు నౌకలు అడ్డుకుంటామని చెప్పారు. ఇరాక్‌లోని మిలీషియా సంస్థలు ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే మిలీషియాలు, హౌతీలకు డ్రోన్లు, చిన్నపాటి క్షిపణులను ప్రయోగించడంలో నైపుణ్యముంది. వీళ్లు ఇరాన్‌కు తోడు నిలిచే అవకాశముంది.

### చైనా, రష్యాల పరోక్ష సాయం

చైనా ఇప్పటికే కొన్ని చమురునౌకల ముసుగులో కొన్ని ఆయుధాలను ఇరాన్‌కు తరలించి సాయపడినట్లు తెలుస్తోంది. యుద్ధం తీవ్రతరమైతే తమ చిరకాల మిత్రుడు ఇరాన్‌కు సాయంగా రష్యా, చైనాలు ముందడుగు వేసే వీలుంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులను ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్ తప్పుబట్టారు. ఈ విషయమై ఇటీవలే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పుతిన్ ఫోన్‌లో మాట్లాడారు.

### అణుకార్యక్రమం ఆగకపోవచ్చా?

యురేనియం శుద్ధి కర్మాగారాలపై ఇజ్రాయెల్, అమెరికా క్షిపణి, బాంబు దాడులు ఇరాన్‌ను అణ్వాయుధం తయారుచేయకుండా మరికొన్ని వారాలు, నెలలు అడ్డుకో గలవుగానీ శాశ్వతంగా ఆపలేవని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. న్యూక్లియర్ సెంటర్లలోకాకుండా వేరేచోట్ల యురేనియంను నిల్వచేస్తే అమెరికా, ఇజ్రాయెల్‌ల పరిస్థితి ఏంటనే అంశం తెరమీదకొచ్చింది. తన దేశ ఉనికి, అస్థిత్వం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితే వస్తే ఇరాన్ ఎంతకైనా తెగిస్తుందనే విశ్లేషణల నడుమ ఈ సమరం ఏ దిశలో పయనిస్తుందో ఇప్పుడే ఎవరూ చెప్పలేని పరిస్థితి నెలకొంది.

# ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం



ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సంఘర్షణ కేవలం రెండు దేశాల మధ్య మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, భద్రత, వాణిజ్యంపై గణనీయమైన దుష్పరిణామాలను కలిగి ఉంది. ఈ యుద్ధం కేవలం తాజా ఘర్షణల పర్యవసానం కాదు, ఇది అనేక దశాబ్దాలుగా పాతుకుపోయిన రాజకీయ, మతపరమైన, వ్యూహాత్మక విభేదాల ఫలితం. ఈ రెండు దేశాలు భౌగోళికంగా పక్కపక్కన లేనప్పటికీ, వాటి మధ్య వైరం పశ్చిమ ఆసియా భౌగోళిక రాజకీయాలకు కీలకమైనది. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం భారత ఆర్థిక వ్యవస్థపై అనేక విధాలుగా ప్రభావం చూపుతున్నది. ముఖ్యంగా, భారత్ ఇంధన అవసరాల కోసం దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉన్నందున ఈ యుద్ధం కీలక పరిణామాలకు దారితీస్తుంది. భారత్ తన చమురు అవసరాలలో దాదాపు 85% దిగుమతులపై ఆధారపడి ఉంది. హోర్ముజ్ జలసంధిలో రవాణాకు అంతరాయం ఏర్పడితే ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో ముడి చమురు ధరలు భారీగా పెరుగుతాయి. చమురు ధరలు పెరిగితే, పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్(ఎటిఎఫ్) వంటి ఇంధన ధరలు కూడా పెరుగుతాయి. ఇది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దిగుమతి బిల్లు పెరిగి, రూపాయి విలువ బలహీనపడే అవకాశం ఉంది. ఇంధన ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరుగుతాయి. ఇది నిత్యావసర వస్తువులతో సహా అన్ని వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది. దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు కూడా పెరుగుతాయి. ఇది సాధారణ ప్రజల కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది. ఇజ్రాయెల్‌కు ఆసియాలో భారతదేశం రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. బాస్మతి బియ్యం, వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు వంటి వస్తువులను భారత్ ఇజ్రాయెల్‌కు ఎగుమతి చేస్తుంది. యుద్ధం వాణిజ్యాన్ని ప్రభావితం చేస్తుంది. మధ్యప్రాచ్య దేశాలకు భారతదేశం చేసే ఎగుమతుల కోసం బీమా ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ఇది భారతీయ ఎగుమతిదారులను ప్రభావితం చేస్తుంది. ఎర్ర సముద్రం గుండా వాణిజ్య మార్గాల్లో అంతరాయం ఏర్పడితే, షిప్పింగ్ ఖర్చులు, డెలివరీ సమయాలు పెరుగుతాయి. ఇది అంతర్జాతీయ సరఫరా గొలుసులను దెబ్బతీస్తుంది. మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ అనిశ్చితి పెరిగే కొద్దీ, ప్రపంచ స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు పెరుగుతాయి. భారతీయ స్టాక్ మార్కెట్లు కూడా దీనికి మినహాయింపు కాదు. పెట్టుబడిదారులు అనిశ్చితి సమయంలో బంగారం వంటి 'సురక్షిత ఆశ్రయం' ఆస్తులలో పెట్టుబడులు పెడతారు. ఇది స్టాక్ మార్కెట్ల నుండి నిధులను మళ్లిస్తుంది. అనిశ్చితి పరిస్థితులలో విదేశీ పెట్టుబడిదారులు భారత్ నుండి తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవచ్చు. మధ్యప్రాచ్యంలో ఉన్న భారతీయ కార్మికుల భద్రత, వారి స్వదేశానికి తిరిగి వచ్చే అవకాశం కూడా ఒక ఆందోళన కలిగించే అంశం. భారత్‌కు ఇజ్రాయెల్, ఇరాన్ రెండింటితోనూ మంచి సంబంధాలు ఉన్నాయి. ఇజ్రాయెల్‌తో రక్షణ, సాంకేతిక, వ్యవసాయ రంగాలలో సహకారం ఉంది. ఇరాన్ నుండి గతంలో పెద్ద ఎత్తున చమురును దిగుమతి చేసుకునేది, ఆంక్షలు ఉన్నప్పటికీ వారితో సంబంధాలను కొనసాగిస్తోంది. ఈ పరిస్థితులలో ఏ వైపు మొగ్గు చూపినా దౌత్యపరమైన సవాళ్లు ఎదురవుతాయి. ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం పశ్చిమ ఆసియాకు తీవ్ర అస్థిరత, ఆర్థిక సంక్షోభం, మానవతా సవాళ్లను తెచ్చిపెడుతుంది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో, నియంత్రించడంలో అమెరికా పాత్ర కీలకమైనది. అయితే అది ఇజ్రాయెల్ భద్రతకు తన నిబద్ధతను, ప్రాంతీయ స్థిరత్వాన్ని కొనసాగించాల్సిన అవసరం మధ్య సమతుల్యతను సాధించాల్సి ఉంటుంది. అదే సమయంలో ఈ యుద్ధం భారతదేశానికి ఆర్థికంగా గణనీయమైన సవాళ్లను ఎదుర్కొనేలా చేస్తుంది. ఇంధనభద్రత, ద్రవ్యోల్బణ నియంత్రణ, వాణిజ్య మార్గాల భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సి ఉంటుంది.

# 1.26 లక్షల.. సర్వే నంబర్ల మాయంపై భూభారతి సదస్సుల్లో రైతుల ఫిర్యాదు

## సర్వే నంబర్లు గాయబ్!

## 8 లక్షల దరఖాస్తుల్లో ఈ తరహావి 15%

## ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన తర్వాత ఆన్‌లైన్‌లో నమోదు కాని వైనం

## సాదాబైనామాల కింద రిజిస్ట్రేషన్లు కోరిన వారు 2.42 లక్షలు

హైదరాబాద్: ఒకటి కాదు...రెండు కాదు.. రాష్ట్రంలోని వ్యవసాయ భూములకు సంబంధించిన లక్షకు పైగా సర్వే నంబర్లు గల్లంతయ్యాయి. పాత రికార్డుల్లో ఉన్నా కొత్త రికార్డుల్లోకి ఇవి ఎక్కలేదు. ధరణికి ముందున్న మాన్యువల్ రికార్డుల్లో నమోదైన ఈ సర్వే నంబర్లన్నీ ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చిన తర్వాత ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న తమ భూముల సర్వే నంబర్లు కనిపించకపోవడంతో ఆయా సర్వే నంబర్లలో భూమి ఉన్న రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులు చేసుకున్నా ఫలితం లేకపోవడం, సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన భూభారతి సదస్సుల్లో ఈ రైతులందరూ మరోమారు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రంలోని 561 మండలాల్లో ఉన్న 10,239 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన ఈ సదస్సుల్లో మొత్తం 8,00,999 దరఖాస్తులు రాగా, అందులో తమ భూముల సర్వే నంబర్లు మిస్సయ్యాయంటూ ఏకంగా 1,26,028 దరఖాస్తులు రావడం గమనార్హం. మొత్తం దరఖాస్తుల్లో 15 శాతం సర్వే నంబర్ల మిస్సింగ్ దరఖాస్తులే కావడం గమనార్హం. రెవెన్యూ రికార్డులకు సంబంధించి కీలకమైన, భూమి గుర్తింపు సంఖ్య అయిన సర్వే నంబరే లేకుండా పోవడంపై రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది.

### మొత్తం 8 లక్షలకు పైమాటే

రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం పేరిట ధరణి పోర్టల్




అమల్లోకి వచ్చి నాలుగేళ్లు దాటిపోయింది. ఆ పోర్టల్‌ను రద్దు చేసి భూభారతి అమల్లోకి తెచ్చి కూడా రెండు నెలలయింది. కానీ రాష్ట్ర రైతాంగం చేతిలో ఉన్న వ్యవసాయ భూములకు సంబంధించి ఇంకా లెక్కలేనన్ని సమస్యలు మిగిలి ఉన్నాయని భూభారతి సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గ్రామస్థాయిలో జరిగిన ఈ సదస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 8 లక్షలకు పైగా వినతులు రావడం గమనార్హం. ఇందులో ఎక్కువగా సాదా బైనామాల రిజిస్ట్రేషన్ల దరఖాస్తులు వచ్చాయి. మొత్తం దరఖాస్తుల్లో 30 శాతం దరఖాస్తులు ఇవే కావడం గమనార్హం. కాగా సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవసరమైన నిబంధనలను భూభారతి చట్టంలో పెట్టినా..ఈ అంశం కోర్టులో పెండింగ్ ఉండడంతో అవి రెగ్యులరైజ్ చేసేందుకు వీలు కాలేదు. కోర్టులో కేసు ముగిసిన తర్వాత ఆగస్టు నెలలో వీటన్నింటినీ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఆ తర్వాత సర్వే నంబర్ల మిస్సింగ్, అసైన్డ్ భూములకు సంబంధించిన రికార్డుల సమస్యలు, ఆ భూములను తమకు క్రమబద్ధీకరించాలంటూ వచ్చిన దరఖాస్తులే ఎక్కువగా ఉన్నాయి. అసైన్డ్ భూముల రెవెన్యూ రికార్డులకు సంబంధించి 90 వేలకు పైగా దరఖాస్తులు రాగా, ఆ భూములను తమకు రిజిస్ట్రేషన్ చేయాలంటూ మరో 50 వేల దరఖాస్తులు వచ్చాయి. ఆ తర్వాత వారసత్వం (విరాసత్) ద్వారా వచ్చిన భూమిని భాగస్వామ్య పంపకం చేయాలంటూ ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. అయితే భూభారతి పోర్టల్ ద్వారా ఈ భాగస్వామ్య పంపకాలకు అవకాశం కల్పించలేదని రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. ఇక మ్యుటేషన్ పెండింగ్/కోర్టు కేసులు, డిజిటల్ సంతకం పెండింగ్, విస్తీర్ణంలో తేడాలు.. ఇలా రెవెన్యూ రికార్డులకు సంబంధించి 13 రకాలు, ఇతర సమస్యలకు సంబంధించిన 17 రకాల దరఖాస్తులు ఇటీవల జరిగిన భూభారతి సదస్సుల్లో రావడం గమనార్హం. మొత్తం దరఖాస్తుల్లో 3.2 లక్షలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో నమోదు కాగా మిగిలిన దరఖాస్తులను కూడా నమోదు చేసే పనిలో రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమైంది.

### ఖమ్మంలో ఎక్కువ..మేడ్చల్‌లో తక్కువ

జిల్లాల వారీగా పరిశీలిస్తే అత్యధికంగా ఖమ్మం జిల్లా రైతాంగం ఎక్కువగా భూమి సమస్యలు ఎదుర్కొంటున్నట్టు భూభారతి సదస్సుల్లో వచ్చిన గణాంకాలు చెబుతున్నాయి. ఈ జిల్లాలో అత్యధికంగా 67,378 దరఖాస్తులు రాగా, ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 61,145 దరఖాస్తులు వచ్చాయి. అంటే ఒక్క ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే 1.28 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం వచ్చిన 8 లక్షల దరఖాస్తుల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే 15 శాతం కంటే ఎక్కువ దరఖాస్తులు రావడం గమనార్హం. ఆ తర్వాత వరంగల్ (54,933), భూపాలపల్లి (48,651), సూర్యాపేట (44,501), సిద్దిపేట (42,639), నల్లగొండ (42,161) జిల్లాల్లో ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. ఇక అత్యల్పంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 2,857 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. 10 వేల కంటే తక్కువ దరఖాస్తులు వచ్చిన జిల్లాల్లో ఆసిఫాబాద్ (3,712), మహబూబ్‌నగర్ (9,610), నారాయణపేట (4,052), రాజన్న సిరిసిల్ల (6,965), వనపర్తి (7,615) ఉన్నాయి.

### ఆగస్టు 15 నాటికి సమస్యల నుంచి విముక్తి

భూభారతి సదస్సులను చాలా పకడ్బందీగా నిర్వహించాం. అధికారులే గ్రామాలకు వెళ్లి, ప్రజలకు ఒకరోజు ముందే దరఖాస్తులు ఇచ్చి, అన్ని వివరాలను తీసుకున్నారు. రూపాయి ఖర్చు లేకుండా రైతులు తమ భూ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసుకునే అవకాశాన్ని కల్పించడం సంతోషంగా ఉంది. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన పాపాలకు, ధరణి తెచ్చిన కష్టాలకు భూభారతి సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల సంఖ్య నిదర్శనం. ధరణిని బంగాళాఖాతంలో కలిపేశాం. ఇప్పుడు రైతుల సమస్యల పరిష్కారమే మా ముందున్న తక్షణ కర్తవ్యం. ఆగస్టు 15 నాటికి తెలంగాణ రైతాంగాన్ని భూ సమస్యల నుంచి విముక్తులను చేస్తాం.

ఫోకస్ అనంత అనంతపురము

## ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సాకే రమేష్ నియామకం




జిల్లా పోలీసు కార్యాలయం పీ జీ ఆర్ ఎస్ కార్యక్రమానికి

# 91 పిటీషన్లు




**అనంతపురం జూన్ 23 ఫోకస్ అనంత**

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక పోలీసు కార్యాలయంలో గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషాలు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమానికి 91 పిటీషన్లు వచ్చాయి. జిల్లా నలమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, రస్తా వివాదాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. సదరు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని డీఎస్పీలు ఆదేశించారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.



# అనంతలో యువత పోరు...!





- కలెక్టరేట్ ఎదుట ధర్నా.. డీఆర్వోకు వినతిపత్రం
- చంద్రబాబు మోసాలపై యువకుల గర్జన
- కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన నిరుద్యోగులు, యువత
- హామీల అమలు కోసం ఉద్యమిస్తామని ప్రకటన
- సంఘీభావం తెలిపిన వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులు

6లో

**చంద్రబాబు మోసాలపై అనంత యువత గర్జించింది. ఎన్డీయే కూటమిని నిరుద్యోగులు నిలదీశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోసం ఏకమై ఉద్యమిస్తామని ప్రకటించారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఏమైంది? నిరుద్యోగ భృతి ఏదీ? అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సోమవారం వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ ఎదుట 'యువత పోరు' నిర్వహించారు. ఈ సందర్భంగా 'బాబు వచ్చాడు.**

*అనంతపురం, జూన్ 23 ఫోకస్ అనంత*




# అనంతలో యువత పోరు...!

- కలెక్టరేట్ ఎదుట ధర్నా.. డీఆర్వోకు వినతిపత్రం 6లో
- చంద్రబాబు మోసాలపై యువకుల గర్జన
- కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన నిరుద్యోగులు, యువత
- హామీల అమలు కోసం ఉద్యమిస్తామని ప్రకటన
- సంఘీభావం తెలిపిన వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులు









శ్యామప్రసాద్ ముఖర్జీకి

## ఘన నివాళులు

## అసాంఘిక శక్తులను ఉపేక్షించం : జిల్లా ఎస్ పీ వి.రత్న



**పుట్టపర్తి క్రైం జూన్ 23 ఫోకస్ అనంత**

జిల్లాలో పోలీసు యంత్రాంగం శాంతి భద్రతల ద్యేయంగా పనిచేస్తుందని, అసాంఘిక శక్తులను ఎవరిని ఉపేక్షించమని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్ పీ వి.రత్న ఐపీఎస్ సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో ఇటీవల కాలంలో పటిష్టమైన ఎన్ఫోర్స్మెంట్ వర్క్ తో నేరాల తగ్గుముఖం పట్టే విధంగా పోలీసు వ్యవస్థ పని చేస్తోందన్నారు. ఆర్థిక నేరాలకు, గొడవలకు, దౌర్జన్యాలకు, మోసాలకు పాల్పడుతున్న వ్యక్తులపై బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు, చట్ట పరిధిలో విచారించి కేసు నమోదు చేస్తున్నామన్నారు. ఇటీవలే కొత్త చెరువులో జరిగిన ఒక స్థల గొడవ వివాదంలో, మొరిమి శెట్టి పాండు కీలక సూత్రధారి కావడంతోపాటు, వ్యాపారాలు కంపెనీల పేరుతో, ఆర్థిక నేరాలకు ,మోసాలకు పాల్పడి ఎంతోమందిని మోసగించారని బాధితుల నుంచి ఫిర్యాదులు అందాయన్నారు. ఈ ముద్దాయి పై దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఆర్థిక నేరాలకు, మోసాలకు పాల్పడిన ఘటనలలో ఇప్పటికే 48 కేసులు పైగా నమోదు అవ్వడం జరిగిందన్నారు. అతని గత చరిత్ర, నేరాల ఆధారంగా ఈ ముద్దాయిని అరెస్టు చేసి విచారించడం జరిగిందని ఇందులో అతడు చేసిన మోసాలను అంగీకరిం చారన్నారు. అంతేతప్ప ఎక్కడా పోలీసులు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయలేదన్నారు. ఆదివారం ముద్దాయిని అరెస్టు చేసి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం న్యాయస్థానం ముందు హాజరపరిచి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా పోలీసులపై నిరాధారమైన ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నామని ఎస్పీ తెలియజేశారు.


పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారులను

## చిరునవ్వుతో పలకరించాలి

- అర్జీదారుల ను మర్యాదగా ఆహ్వానించాలి 6లో
- సమస్యలను అధికారులు ఓపికతో వినాలి - డి ఆర్ ఓ.మలోల



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





## ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సాకే రమేష్ నియామకం



**అనంతపురం జూన్ 23 ఫోకస్ అనంత**

అనంతపురం పట్టణంలోని జిల్లా ప్రధాన కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుల చెరువు మల్లి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది..కమిటీలో భాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సాకే రమేష్ ను రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నిక కాబడిన సాకే రమేష్ కి రాష్ట్ర కమిటీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సుశీల ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేయాలని ఎక్కడ ఏమి సమస్య జరిగిన ముందుండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనాథ్, పార్లమెంటు అధ్యక్షులు చిరంజీవి, గణేష్, రమేష్ వెంకటేశులు పాల్గొన్నారు.

## శ్యామప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు



**కణేకల్ జూన్ 23 ఫోకస్ అనంత**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, దేశ ఐక్యత కోసం తన ప్రాణాలను అర్పించిన మహానేత డా. శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బలిదాన్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి, భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనేకల్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కురువ తిప్పే స్వామి మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ గొప్ప విద్యావేత్త, ప్రముఖ రాజకీయ నేతలలో ఒకడు, తొలి హిందూ వాద రాజకీయ పార్టీని స్థాపించిన వ్యక్తి, రాజకీయాలలో అతనికి ఒక నూతన అధ్యాయం ఉందని, దేశం కోసం ప్రాణాలను అర్పించిన వ్యక్తి డాక్టర్ శ్యాం ప్రసాద్ త్యాగాలు దేశ ప్రజలకు చిరస్మరణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కణేకల్ మండల అధ్యక్షులు కురుభ తిప్పేస్వామి, మండల ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్ యాదవ్, సీనియర్ నేత నాగభూషణం, పార్టీ నాయకులు బ్రమ్మ సముద్రం కురుభ నాగరాజు, బూత్ కన్వీనర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో ఖాళీగా ఉన్న

## ఆశా కార్యకర్తల భర్తీ -డి యం హెచ్ వో ఈ బీ దేవి

**అనంతపురం జూన్ 23 ఫోకస్ అనంత**


అనంతపురము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, నందు కమ్యూనిటీ ప్రాసెస్,నేషనల్ హెల్త్ మిషన్, ఎన్ హెచ్ ఎం, పధకంలో భాగంగా అనంతపురము జిల్లాలో రూరల్ మరియు అర్బన్ ప్రాంతాలలో ఖాళీగా ఉన్న 58 మంది ఆశా కార్యకర్తల స్థానాలను నియామకం కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతున్నది అర్హులైన వారు తేది. 25.06.2025 నుండి 30.06.2025 వరకు సాయంత్రం 5 గం లోపు (29.06.2025 ఆదివారం శెలవు) ఖాళీగా ఉన్న మహిళా ఆశా కార్యకర్తల కోసం పోస్టుల కేటాయింపు ప్రక్రియ కు సంబంధింత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో లేదా సచివాలయములలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణీ డా ఈ బీ దేవి తెలియజేయడం జరిగింది.

ఆశ కార్యకర్తల ఖాళీల వివరాలు , నియమ నిబంధనలను ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ %ట్ట్రజూం ://ఖఅఖత్త్రఖజూబతీఖఎబ.ఖజూ.స్త్రశీజ.అఅ% ను సందర్శించి ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి అని కోరారు .

## ఫిర్యాదులకు 'స్పందన' కరవు..!

**- పరిష్కారంలో అధికారుల జాప్యం**

**- నిరాశలో బాధితులు**



**నార్పల జూన్ 23 ఫోకస్ అనంత**

ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తెస్తారు. అయితే, కొందరు బాధితులు తమ అర్జీలకు సరైన సమయంలో స్పందన రావడం లేదని, సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో, అధికారులు ఆన్‌లైన్‌లో సమస్యలు పరిష్కరించినట్లు చూపిస్తున్నప్పటికీ, వాస్తవంలో పరిష్కారం లభించలేదని బాధితులు చెబుతున్నారు. భూ వివాదాలు, ఇంటి సమస్యలు, దారి సమస్యలు, భూ సర్వే వంటి సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయని, వాటికి కూడా సరైన పరిష్కారం లభించడం లేదని తెలుస్తోంది. అధికారులు తమ అర్జీలను పరిశీలించి, సంతృప్తికరంగా సమస్యలు పరిష్కరించాలని బాధితులు కోరుకుంటున్నారు.

- మండలం లో గ్రీవెన్స్ ప్రజా సమస్య ల పరిష్కార వేదిక (పీజీ ఆర్ ఎస్) ఫిర్యాదుల కు అర్జీలు బాగా తగ్గాయి... ఫిర్యాదులను అధికారులు వెంటనే స్వీకరించి, పరిష్కరించడంలో జాప్యం జరుగుతుండ టంతో... ప్రజలకు వారి సమస్యలు పరిష్కారమవుతాయనే నమ్మకం కోల్పోతున్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం లో కేవలం 3 ఫిర్యాదు లు మాత్రమే అందడమే ఇందుకు నిదర్శనం.

**పరిష్కారంలో జాప్యం... :** ప్రజలు ఫిర్యాదులు సమర్పించిన తర్వాత వాటి పరిష్కారానికి ఎక్కువ సమయం పట్టడం, ఫిర్యాదుదారుడికి తెలియకుండానే సమస్య పరిష్కరించినట్లు మెసేజ్ లు రావడం తో అవాక్కవుతున్నారు. అధికారుల పనితీరుతో విసుగు చెందిన ప్రజలు ఫిర్యాదు చేయడానికి వెనకడుగు వేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## రామిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

**యాడికి, జూన్ 23 ఫోకస్ అనంత**

:కామ్రేడ్ రామిరెడ్డి గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె .రామకృష్ణ సోమవారం పెద్దవడుగూరు మండల కేంద్రంలోని రామిరెడ్డి స్వగృహానికీ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కె. రామకృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ రామిరెడ్డి సిపిఐ పార్టీకి ఆకర్షితులై 1976 వ సంవత్సరంలో పార్టీ సభ్యత్వం స్వీకరించి సిపిఐ పార్టీలో చేరారు. అప్పటినుంచి పార్టీ చేపట్టే ఉద్యమాలు పోరాటాల్లో రైతుల పక్షాన చురుగ్గా పాల్గొంటూ సిపిఐ పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు..1995 నుండి 2000 సంవత్సరం వరకు పెద్దవడుగూరు మండల సర్పంచ్ గా పని చేస్తూ గ్రామాభివృద్ధికి నిజాయితీ నిబద్ధతతో పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందార ని,మండలంలోని పెత్తం దారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి ఏడు సంవత్సరాల జైలు జీవితం కూడా గడిపారన్నారు..

# పి జి ఆర్ ఎస్‌కు వచ్చే అర్జీదారులను సిరునవ్వుతో పలకరించాలి

**అనంతపురం, జూన్ 23 ఫోకస్ అనంత**

పి జి ఆర్ ఎస్ కు సమస్యల తో వచ్చే అర్జీదారులను అధికారులు సిరునవ్వుతో ఆహ్వానించాలని జిల్లా రెవెన్యూ అధికారి మలోల పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్)లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారులు చెప్ప సమస్యల వింటూ అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం డి ఆర్ ఓ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు జిల్లా లో ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో పాటుగా డివిజన్,మండల స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో జిల్లాలోని వివిధ మండలాల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చే అర్జీదారుల నుండి అధికారులు అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో సమస్యలను అందజేయడానికి వచ్చే అర్జీదారులను అధికారులు చిరునవ్వుతో ఆహ్వానించాలన్నారు.అర్జీదారులు వారి సమస్యలకు సంబంధించి అధికారుల వద్ద పరిష్కారం అవుతుందని నమ్మకంతో అధికారులు వద్దకు రావడం జరుగుతుందని తెలిపారు.అర్జీదారులను అధికారులు రిసీవ్ చేసుకొనే సమయంలోనే అర్జీదారులు వారి సమస్య పరిష్కారం అవుతుందని కొంత సంతృప్తి చెందేలా అధికారులు వ్యవహరించాలన్నారు.

ముందుగా అర్జీదారుని కూర్చో భేటి ఏమిటి మీ సమస్యని వారిని మర్యాద పూర్వకంగా అడిగి తెలుసుకోవాలన్నారు. అప్పుడు అర్జీదారులు చెప్పే సమస్యలను అధికారులు ఓపికతో వినాలని,ఆతర్వాత అర్జీదారుల సమస్య పరిష్కారం అవుతుందా కాదని అధికారులకు తెలుస్తుందన్నారు. పరిష్కరచేయగలిగినది అయితే పరిష్కరం చేయాలని, పరిష్కరం కాకుంటే ఎందు వల్ల పరిష్కరం కాలేదని విషయాన్ని అర్జీదారుని అర్థమైయే విదంగా తెలియజేయాలన్నారు. అర్జీదారుని సమస్య మీ శాఖకు సంబంధం లేకుంటే ఏ శాఖకు సంబంధించి ఉంటే ఆ శాఖ అధికారితో మాట్లాడి అర్జీదారుని ఆ శాఖ అధికారి వద్దకు పంపించాలన్నారు. సమస్య పరిష్కరం చేయుటకు కొంత గడువు (కొంత సమయం) ఉంటుందని ఆ సమయంలోగా సమస్య పరిష్కరం లేదా పరిష్కరం జరగగా పోతే ఎందువల్ల పరిష్కరం కాలేదన్న ఆ సమాచారాన్ని అర్జీదారునికి వాట్సాప్ ద్వారాను, నేరుగాను లేదా పోస్టు ద్వారా సమాచారాన్ని అర్జీదారని పంపించాలన్నారు. అప్పుడే అర్జిదారులకు ప్రభుత్వ అధికారుల పై నమ్మకం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ,డిప్యూటీ కలెక్టర్ ఆనంద్,జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి ఈ. బి.దేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు జిల్లా కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో యువత పోరు...!





**అనంతపురం, జూన్ 23 ఫోకస్ అనంత**

చంద్రబాబు మోసాలపై అనంత యువత గర్జించింది. ఎన్డీయే కూటమిని నిరుద్యోగులు నిలదీశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోసం ఏకమై ఉద్యమిస్తామని ప్రకటించారు. ఏటా జాబ్ క్యాలెండర్ ఏమైంది? నిరుద్యోగ భృతి ఏదీ? అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సోమవారం వైసీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ ఎదుట 'యువత పోరు' నిర్వహించారు. ఈ సందర్భంగా 'బాబు వచ్చాడు.. ఉద్యోగం పోయింది'.., కల్లబొల్లి మాటలొద్దు..మాకు ఉద్యోగాలు కావాలి.., లోకేష్‌కు ఉద్యోగం వచ్చే..మా ఉద్యోగం పోయె.., 'రూ.3 వేల నిరుద్యోగ భృతి ఏదీ?'.. అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలియజేశారు. యువత పోరుకు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, సీనియర్ నాయకుడు రమేష్‌రెడ్డి, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాదవ్ సంఘీభావం తెలిపి ప్రసంగించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ మోసం చేశారని నేతలు మండిపడ్డారు. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. ఏడాది గడిచినా ఒక్క నిరుద్యోగికి కూడా రూ.3 వేల నిరుద్యోగ భృతి అందలేదన్నారు. ఒక్క ఏడాదిలో నిరుద్యోగ భృతి బకాయి రూ.7200 కోట్లు అని అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు యువత సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయడంలో చంద్రబాబు విఫలం అయ్యారన్నారు. హామీలను అమలు చేయకపోతే కాలర్ పట్టుకోవాలని గతంలో నారా లోకేష్ చెప్పారని అనంత వెంకటరామిరెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు చంద్రబాబు కాలర్ పట్టుకోవాలా? పవన్ కళ్యాణ్ కాలర్ పట్టుకోవాలా? లోకేష్ కాలర్ పట్టుకోవాలా? అని ప్రశ్నించారు. యువత పోరు నుంచి దృష్టి మరల్చేందుకే సింగయ్య మరణానికి సంబంధించి ఫేక్ వీడియోలను తెరపైకి తెచ్చారని విమర్శించారు. ఇటీవల మహానాడులో దివంగత ఎన్టీఆర్ ఏఐ వీడియోతో ఆయన చెప్పని విషయాలను కూడా చెప్పించారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ వాహనం కింద పడి సింగయ్య చనిపోయారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేసేలా ప్రభుత్వం మెడలు వంచుతామని స్పష్టం చేశారు. నమ్మి ఓట్లు వేసిన ప్రజలను చంద్రబాబు మోసం చేశారని కేతిరెడ్డి పెద్దారెడ్డి విమర్శించారు. రెడ్ బుక్‌పై ఉన్న శ్రద్ధ హామీల అమలులో లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

**కాలర్ కాదు.. జుట్టు పట్టుకుంటాం...**

ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు తన కాలర్ పట్టుకోవాలని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ చెప్పారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ గుర్తు చేశారు. ఏడాది కాలంలో హామీలు అమలు చేయలేదని, కాలర్ కాదు.. జట్టు పట్టుకునేందుకు అంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం.. ఉద్యోగం ఇవ్వకపోతే నెలకు రూ.3 నిరుద్యోగ భృతి ఇస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారన్నారు. కానీ ఏడాది గడిచినా ఒక్కరికీ నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. వైఎస్ జగన్ హయాంలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ఏకంగా 1.25 లక్షలకు పైగా శాశ్వత ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందజేయడం కోసం 2.50 లక్షల మంది వాలంటీర్లను సేవా దృక్పథంతో నియమించి నెలకు రూ.5 వేలు గౌరవ వేతనం అందజేశామన్నారు. తాము అధికారంలోకి వస్తే వాలంటీర్లకు రూ.10 వేలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే వాలంటీర్లను రోడ్డున పడేశారన్నారు. జగన్ హయాంలో ఏపీ బేవరేజెస్‌లో సేల్స్‌మన్, సూపర్‌వైజర్ పోస్టులు కల్పిస్తే ఈ ప్రభుత్వం వారిని తొలగించిందన్నారు. అదేవిధంగా ఎండీయూ వ్యవస్థను రద్దు చేసి వేలాది కుటుంబాలను రోడ్డున పడేశారన్నారు. వైసీపీ హయాంలో అమ్మ ఒడి పథకం కింద ప్రతి తల్లికి రూ.13 వేలు అందించి.. రూ.2 వేలను స్కూళ్ల అభివృద్ధికి కేటాయించి పాఠశాలలను అభివృద్ధి చేశామన్నారు. గత ఎన్నికల సమయంలో ఈ పథకంపై కూడా విమర్శలు చేశారని, రూ.2 వేలు జగన్ జేబులోకి వెళ్తోంది అంటూ విమర్శించారన్నారు. తాము అధికారంలోకి వస్తే కోతలు, నిబంధనలు లేకుండా తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ ఇప్పుడు రూ.13 వేలే ఇస్తున్నారని, మిగిలిన రూ.2 వేలు మీ నాయన జేబులోకి వెళ్తోందా? అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయాలని ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరింపులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. బెదిరిస్తే భయపడేవాళ్లు ఎవరూ లేరని స్పష్టం చేశారు. కొందరు పోలీసులు తెలుగుదేశం పార్టీ నేతలు చెప్పినట్లు వింటూ చట్టాన్ని చుట్టంగా మారుస్తున్నారని అన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే ప్రైవేట్ కేసులకూ వెనుకాడమని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం పోరాటం చేస్తుందని తెలిపారు.

**హామీల అమలుకు వైసీపీ పోరాటం..**

ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసే వరకు వైసీపీ పోరాటం చేస్తుందని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. "కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయినా హామీలు నెరవేర్చలేదు. యువతకు ఉద్యోగాల కల్పన లేదు. నిరుద్యోగ భృతి లేదు. ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులు విడుదలలో మోసం చేస్తోంది. గతంలో జగన్ పాలనలో క్యాలెండర్ ప్రకారం సంక్షేమ పథకాలు అందించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వేలాది మంది ఉద్యోగాలు తొలగించారు. కూటమి పాలనలో లోకేష్, పవన్ కళ్యాణ్‌కు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు" అని మండిపడ్డారు.

**యువగళం హామీలు అమలు చేయాలి...**

యువగళం సందర్భంగా యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మారుతినాయుడు డిమాండ్ చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. నిరుద్యోగులకు ప్రతి నెలా రూ.3 వేలు భృతి ఇస్తామని కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలను కూడా తీసేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో లోకేష్, పవన్‌కళ్యాణ్‌లకు మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. యువతకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

**యువతను నట్టేట ముంచారు..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతను నట్టేట ముంచారని వైసీపీ యువజన విభాగం గుంతకల్లు, రాయదుర్గం నియోజకవర్గాల అధ్యక్షులు అబ్దుల్ సయ్యద్, రవీంద్రారెడ్డి అన్నారు. 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వస్తే వర్క్ ఫ్రం హెూం అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టారని, ఏడాది గడిచినా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. యువతను వైసీపీ యువజన విభాగం అండగా ఉంటుందని తెలిపారు. ధర్నా అనంతరం కలెక్టరేట్‌లో డీఆర్వో మలోలను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యువజన విభాగం అనంతపురం నగర అధ్యక్షుడు శ్రీనివాసదత్త, జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, గోచర్ల ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శులు లోకనాథ్‌రెడ్డి, సురేష్, సభ్యులు కుళ్లాయప్ప, సోహెల్, సాయికృష్ణ, కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు తలారి చరణ్, యువజన విభాగం నాయకులు మణికంఠ రాయల్, బాబు, మైను, బ్రహ్మానందరెడ్డి, చంద్రశేఖర్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, గౌస్‌బేగ్, అధికార ప్రతినిధి చింతకుంట మధు, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షుడు అమర్నాథ్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సైఫుల్లా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు, వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు కైలాష్, కార్పొరేటర్లు చంద్రమోహన్‌రెడ్డి, సంపంగి రామాంజినేయులు, చంద్రలేఖ, రాజేశ్వరి, కమల్‌భూషణ్, అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**నార్పల జూన్ 23 ఫోకస్ అనంత**

మండల పరిధిలో ని బొందలవాడ గ్రామం వద్ద సోమవారం రెండు బైక్ లు ఢీకొన్న ఘటనలో బొందలవాడ గ్రామానికి చెందిన నాగభూషణం (45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు.. మరొకరి పరిస్థితి కూడా చాలా విషయంగా ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# రాజ్యాంగ రిట్లలో 'ఆజ్ఞ' అనేది దేని అర్థం?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పాలిటీ



## మాదిరి ప్రశ్నలు

**1. వివిధ ప్రకరణలకు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?**
ఎ) ప్రకరణ 43ఎ – కార్మికులకు యాజమాన్యంలో భాగస్వామ్యం కల్పించడం
బి) ప్రకరణ 43బి: సహకార సంఘాలను ప్రోత్సహించడం
సి) ప్రకరణ 48ఎ – అడవులు, వన్యప్రాణి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేయాలి
డి) ప్రకరణ 39ఎ – సమన్యాయం, ఉచిత న్యాయ సహాయం
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

**2. స్పీకర్‌కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
1) స్పీకర్‌ను రాష్ట్రపతి తొలగించవచ్చు
2) ఎన్నిక సమయంలో స్పీకర్ సభలో సభ్యుడు కానవసరం లేదు. కానీ నియమించిన ఆరు నెలల్లో పార్లమెంట్‌కు ఎన్నికవ్వాలి
3) సభ సాధారణ కాలపరిమితి కంటే ముందే రద్దయితే దానితో పాటే స్పీకర్ కూడా తన పదవిని కోల్పోతారు
4) రాజీనామా పత్రాన్ని డిప్యూటీ స్పీకర్‌కు సమర్పించాలి

**3. కింది వాటిలో భారత ఎన్నికల సంఘం విధులు ఏవి?**
ఎ) లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్, రాజ్యసభ ఉపాధ్యక్షుడి ఎన్నిక నిర్వహించడం
బి) కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల నిర్వహణ
సి) ఎన్నికలకు సంబంధించిన అనుమానాలు, వివాదాలపై నిర్ణయం
1) ఎ, బి 2) ఎ, సి
3) బి, సి 4) పైవేవీకావు

**4. అతి తక్కువ కాలం పదవిలో ఉన్న రాష్ట్రపతి ఎవరు?**
1) సర్వేపల్లి రాధాకృష్ణన్
2) జాకీర్ హుస్సేన్ 3) జ్ఞానీ జైల్ సింగ్
4) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్

**5. రాజ్యసభ ద్రవ్యబిల్లుకు సవరణలు సూచించినప్పుడు..?**
1) లోక్‌సభ ఆ సవరణలను ఆమోదించవచ్చు, తిరస్కరించవచ్చు
2) లోక్‌సభ ఆ ద్రవ్య బిల్లును వదిలేస్తుంది
3) లోక్‌సభ ఆ ద్రవ్య బిల్లును రాజ్యసభకు పునఃపరిశీలనకు పంపిస్తుంది
4) రాష్ట్రపతి ఆ ద్రవ్య బిల్లు గురించి ఉభయ సభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తారు

**6. కింది వాక్యాల్లో సరైంది ఏది?**
1) ఒక వ్యక్తిని ఏక కాలంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలకు గవర్నర్‌గా నియమించరాదు
2) సుప్రీంకోర్టు న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమించిన విధంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులను గవర్నర్ నియమిస్తారు
3) గవర్నర్‌ను పదవి నుంచి తొలగించే విధానం రాజ్యాంగంలో పేర్కొనలేదు
4) కేంద్రపాలిత ప్రాంతాలకు శాసనసభ ఉంటే లెఫ్టినెంట్ గవర్నర్ మెజార్టీ పార్టీ నాయకుడిని సీఎంగా నియమిస్తారు

**7. వివిధ ప్రకరణలకు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?**
ఎ) ప్రకరణ 123–ఆర్డినెన్సులను జారీ చేయడానికి రాష్ట్రపతికి ఉన్న అధికారం
బి) ప్రకరణ 213 – గవర్నర్ ఆర్డినెన్సును జారీ చేసే అధికారం
సి) ప్రకరణ 262 – అంతర్రాష్ట్రీయ మండలి ఏర్పాటు
1) ఎ, బి, సి 2) బి, సి
3) ఎ, బి 4) ఎ, సి

**8. రాజ్యాంగ పరిషత్ కమిటీలు, వాటి అధ్యక్షులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
**జాబితా – I**
i) సారథ్య సంఘం ii) క్రెడెన్షియల్ కమిటీ
iii) ప్రాథమిక హక్కుల ఉపకమిటీ
iv) యూనియన్ పవర్స్ కమిటీ
**జాబితా – II**
a) అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
b) రాజేంద్ర ప్రసాద్c) జె.బి. కృపలానీ
d) జవహర్ లాల్ నెహ్రూ
1) i-b, ii-a, iii-c, iv-d
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-b, ii-c, iii-a, iv-d
4) i-c, ii-a, iii-b, iv-d

**9. అటార్నీ జనరల్‌కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
ఎ) లోక్‌సభ చర్చలో పాల్గొనవచ్చు
బి) లోక్‌సభ కమిటీ సభ్యుడు
సి) లోకసభలో మాట్లాడొచ్చు
డి) లోక్‌సభలో ఓటు వేయవచ్చు
1) ఎ మాత్రమే 2) బి, డి
3) ఎ, బి, సి 4) ఎ, సి

**10. 'భారత సార్వభౌమత్వం, ఐక్యత, అఖండతలను సమర్థించడం, సంరక్షించడం'లను దేనిలో పేర్కొన్నారు?**
1) రాజ్యాంగ ప్రవేశిక 2) ఆదేశిక సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు 4) ప్రాథమిక విధులు

**11. మొదటి ఆర్థిక సంఘం అధ్యక్షుడు ఎవరు?**
1) కె. సంతానం 2) ఎ.కె. చాంద్
3) కె.సి. నియోగి 4) వై.బి. చవాన్

**12. కింది వాటిలో అఖిల భారత సర్వీసులకు సంబంధించి నియామకాలు చేసేది?**
1) రాష్ట్రపతి
2) ఏ రాష్ట్రానికి చెందితే ఆ రాష్ట్ర గవర్నర్లు
3) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్
4) ఆయా రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లు

**13. 'జీరో అవర్' అని దేన్ని అంటారు?**
1) సభ ప్రారంభమైన తొలి గంట
2) సభ్యులు ఎవరూ హాజరుకాని సమయం
3) ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తర్వాత, సభా కార్యక్రమాల ప్రారంభానికి ముందు ఉన్న సమయం
4) ప్రశ్నోత్తరాల సమయం ప్రారంభానికి, సభా కార్యక్రమాల ముగింపునకు మధ్య సమయం

**14. రాజ్యాంగ రిట్లలో 'ఆజ్ఞ' అనేది దేని అర్థం?**
1) ప్రొహిబిషన్ 2) మాండమస్
3) సెర్షియోరరి 4) కో వారెంటో

**15. కేంద్రంలో ఏర్పాటైన మొదటి సంకీర్ణ ప్రభుత్వం ఏది?**
1) జనతా ప్రభుత్వం
2) యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం
3) నేషనల్ డెమొక్రటిక్ ప్రభుత్వం
4) నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం

**16. కింది వారిలో ఉన్నతాధికార, దౌత్య సంబంధ పదవులు చేపట్టి ఉపరాష్ట్రపతులుగా కొనసాగిన వారెవరు?**
1) డా.ఎస్.రాధాకృష్ణన్ 2) జి.ఎస్. పథక్
3) వి.వి. గిరి 4) బి.డి. జెట్టి

**17. పీఠికలోని 'స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం' అనే భావాలను ఏ విప్లవం నుంచి గ్రహించారు?**
1) రష్యా 2) ఫ్రెంచ్
3) అమెరికా 4) జర్మనీ

**18. 'సామ్యవాదం, లౌకికవాదం' అనే పదాలను భారత రాజ్యాంగంలో ఎన్నో సవరణ ద్వారా చేర్చారు?**
1) 44 2) 40 3) 38 4) 42

**19. 'కో వారెంటో' అంటే..?**
1) బంధీ ప్రత్యక్ష 2) అధికార పృచ్ఛ
3) పరమాదేశ 4) ఉత్ప్రేషణ

**20. 'స్థానిక సంస్థల పితామహుడు' అని ఎవరిని పిలుస్తారు?**
1) లార్డ్ రిప్పన్ 2) లార్డ్ కానింగ్
3) లార్డ్ డఫ్రిన్ 4) లార్డ్ మౌంట్ బాటన్

**21. 'ఒక తప్పునకు రెండుసార్లు శిక్షార్హం కాదు' అని తెలిపే సిద్ధాంతం ఏది?**
1) రిపగ్నసీ సిద్ధాంతం
2) ద్వంద్వ శిక్ష నిషేధ సిద్ధాంతం
3) గ్రహణ సిద్ధాంతం
4) రెట్రిబ్యూషన్ సిద్ధాంతం

**22. కమిటీలు, అవి సిఫారసు చేసిన అంశాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
**జాబితా – I**
i) బల్వంతరాయ్ మెహతా కమిటీ
ii) అశోక్ మెహతా కమిటీ
iii) సి.హెచ్. హనుమంతరావు కమిటీ
iv) ఎల్.ఎం. సింఘ్వి కమిటీ
**జాబితా – II**
a) రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు
b) జిల్లా ప్రణాళికా బోర్డుల ఏర్పాటు
c) మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు
d) పంచాయతీరాజ్ సంస్థలను రాజ్యాంగ బద్ధం చేయాలి
1) i-b, ii-a, iii-c, iv-d
2) i-c, ii-b, iii-a, iv-d
3) i-c, ii-a, iii-b, iv-d
4) i-d, ii-a, iii-b, iv-c

**23. కింది వాటిలో సరైన వాక్యం ఏది?**
ఎ) జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఏటా జనవరి 25న నిర్వహిస్తారు
బి) ఎన్నికల సంఘం తన నివేదికను రాష్ట్రపతికి సమర్పిస్తుంది
సి) ఎన్నికల సంఘం తన నివేదికను పార్లమెంట్‌కు సమర్పిస్తుంది
డి) ఎన్నికల సంఘం తన నివేదికను ఎవరికీ సమర్పించాల్సిన అవసరంలేదు
1) ఎ, డి 2) బి, డి
3) ఎ, సి 4) సి, డి

**24. కింది వాటిలో సమాఖ్య ప్రభుత్వ లక్షణాలు ఏవి?**
ఎ) ఏక పౌరసత్వం బి) ద్వంద్వ ప్రభుత్వం
సి) లిఖిత రాజ్యాంగం డి) ద్విసభా పద్ధతి
ఇ) ఒకే రాజ్యాంగం
ఎఫ్) కేంద్రం రాష్ట్రాలను పునర్‌వ్యవస్థీకరించడం
1) ఎ, బి, సి, ఎఫ్ 2) బి, సి, డి
3) డి, ఇ, ఎఫ్ 4) ఎ, సి, డి, ఇ

**25. కింది వాటిలో ఏక కేంద్ర లక్షణాలు ఏవి?**
ఎ) అఖిల భారత సర్వీసులు
బి) అత్యవసర అధికారాలు
సి) అధికార విభజన
డి) స్వతంత్ర ప్రతిపత్తి ఉన్న న్యాయవ్యవస్థ
ఇ) గవర్నర్ వ్యవస్థ
ఎఫ్) రాజ్యాంగేతర సంస్థలు
1) ఎ, బి, ఇ, ఎఫ్ 2) బి, సి, డి
3) డి, ఇ, ఎఫ్ 4) ఎ, సి, డి, ఇ

**26. కింది వాటిలో సరైన జత ఏది?**
ఎ) జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం – ఏప్రిల్ 24
బి) ప్రవాస భారతీయ దివస్ – జనవరి 9
సి) ప్రాథమిక విధుల దినోత్సవం – జనవరి 3
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, బి, సి 4) సి, డి

**27. జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలి పదవీ కాలం ఎన్నేళ్లు?**
1) రెండేళ్లు 2) మూడేళ్లు
3) నాలుగేళ్లు 4) ఐదేళ్లు

**28. ప్రాంతీయ పార్టీలు, వాటి వ్యవస్థాపక అధ్యక్షులకు సంబంధించి కింది వాటిని జతపరచండి?**
**జాబితా – I**
i) శివసేన ii) ద్రవిడ మున్నేట్ర కజగం
iii) ఆలిండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం
iv) దేశీయ ముర్‌పొక్కు ద్రవిడ మున్నేట్ర కజగం
**జాబితా – II**
a) సి.ఎన్. అన్నాదురై
b) ఎం.జి. రామచంద్రన్
c) బాల్‌థాకరే d) విజయ్‌కాంత్
1) i-b, ii-a, iii-c, iv-d
2) i-c, ii-b, iii-a, iv-d
3) i-c, ii-a, iii-b, iv-d
4) i-d, ii-a, iii-b, iv-c

**29. ప్రాంతీయ పార్టీలు, వాటిని ఏర్పాటు చేసిన సంవత్సరాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
**జాబితా – I**
i) ఆలిండియా తృణమూల్ కాంగ్రెస్
ii) అసోం గణ పరిషత్
iii) తెలంగాణ రాష్ట్ర సమితి
iv) తెలుగుదేశం పార్టీ
**జాబితా – II**
a) 2001 b) 1985
c) 1998 d) 1982
1) i-b, ii-a, iii-c, iv-d
2) i-c, ii-b, iii-a, iv-d
3) i-b, ii-c, iii-a, iv-d
4) i-d, ii-c, iii-a, iv-b

**30. షెడ్యూల్ 12లో పేర్కొన్న అంశాలు ఎన్ని?**
1) 19 2) 18 3) 29 4) 28

**31. అధికరణ 136 ప్రకారం సుప్రీంకోర్టుకు ఉన్న అధికారం?**
1) సివిల్ జూరిస్‌డిక్షన్
2) అప్పిలేట్ జూరిస్‌డిక్షన్
3) స్పెషల్ లీవ్ పిటిషన్
4) ట్రాన్స్‌ఫర్డ్ జూరిస్‌డిక్షన్

**32. ఏ రాజ్యాంగ సవరణ ప్రకారం 2020 వరకు రిజర్వేషన్లు పొడిగించారు?**
1) 77 2) 98 3) 95 4) 84

**33. కింది వాటిలో రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు హక్కు లేనివారు?**
1) లోక్‌సభ సభ్యులు 2) రాజ్యసభ సభ్యులు
3) ఢిల్లీ, పుదుచ్చేరి శాసన సభల సభ్యులు
4) రాష్ట్ర శాసన మండలి సభ్యులు

**34. స్వతంత్ర భారత తొలి ఆర్థిక మంత్రి?**
1) ఆర్.కె. షణ్ముగం చెట్టి
2) జాన్ మత్తాయ్ 3) సి.డి. దేశ్‌ముఖ్
4) టి.టి. కృష్ణమాచారి

**35. వివిధ జాతీయ పార్టీలు, అవి ఏర్పాటైన సంవత్సరాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
**జాబితా – I**
i) బహుజన్ సమాజ్ పార్టీ
ii) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ
iii) కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా
iv) భారతీయ జనతా పార్టీ
**జాబితా – II**
a) 1925 b) 1980
c) 1999 d) 1984
1) i-b, ii-a, iii-c, iv-d
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-b, ii-c, iii-a, iv-d
4) i-d, ii-c, iii-a, iv-b

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 4 | 3) 4 | 4) 2 | 5) 1 |
| 6) 3 | 7) 3 | 8) 1 | 9) 3 | 10) 4 |
| 11) 3 | 12) 1 | 13) 3 | 14) 2 | 15) 1 |
| 16) 1 | 17) 2 | 18) 4 | 19) 2 | 20) 1 |
| 21) 2 | 22) 3 | 23) 1 | 24) 2 | 25) 1 |
| 26) 3 | 27) 2 | 28) 3 | 29) 2 | 30) 2 |
| 31) 3 | 32) 3 | 33) 4 | 34) 1 | 35) 4 |

# Who among them is taller...




***Directions(Q.1-4):*** **Five friends Lokesh, Manoj, Gopal, Raveesh and Rohit have agreed to work together on a part-time job offered by a local restaurant. The restaurant opens 5 days a week and this group have following schedules when they can work.**

- Neeraj and Raveesh can work on Monday, Tuesday and Wednesday
- Raveesh and Rohit can work on Monday, Wednesday and Thursday
- Rohit and Lokesh can work on Monday, Friday and Thursday
- Lokesh and Manoj can work on Friday, Tuesday and Thursday.
- Neeraj and Manoj can work on Friday, Tuesday and Wednesday.

***Based on the above passage, answer the following questions.***

**1. Which one of the five friends cannot work on Thursday?**
a) Neeraj b) Raveesh
c) Rohit d) Lokesh
e) Manoj

**2. Which is the one who cannot work on Tuesday?**
a) Neeraj b) Raveesh
c) Rohit d) Lokesh
e) Manoj

**3. Name the person who cannot work on Friday?**
a) Neeraj b) Rohit
c) Manoj d) Raveesh
e) Lokesh

**4. Name the person who cannot work on Monday?**
a) Rohit b) Manoj
c) Raveesh d) Lokesh
e) Neeraj

**Answers(1-4):** To answer this kind of questions, tabulating the given information is very useful.

- People working on monday- Neeraj, Raveesh, Rohit and Lokesh.
- People working on Tuesday- Neeraj, Raveesh, Lokesh and Manoj
- People working on Wednesday - Neeraj, Raveesh, Rohit and Manoj
- People working on Thursday - Raveesh, Rohit, Lokesh and Manoj
- People working on Friday - Rohit, Lokesh, Manoj and Neeraj

**1. Ans:** a.
From the above table, it is clear that Neeraj Cannot work on Thursday.

**2. Ans:** c.
Rohit Cannot work on Tuesday.

**3. Ans:** d.
Raveesh Cannot work on Friday.

**4. Ans:** b.
Manoj cannot work on Monday.

***Directions(Q.5-7):*** **Four couples are invited to a dinner party. They will be seated at a circular table. Follo- wing are the seating conditions.**

- Geeta refuses to sit next to Ali
- Lata wants to sit in between Tilak and Hari
- Champa refuses to sit next to Farooq
- Niti is seated on Ali's right hand side
- Farooq and Tilak are seated exactly opposite to each other
- The seating arrangement is such that one women is always between two men.

**5. Which of the following is the only possible seating arrange- ment to suit the above condi- tions?**
a) Niti is to the right of Tilak
b) Lata is in between Geeta and Farooq
c) Champa is opposite to Geeta
d) Farooq is adjacent to Champa
e) Ali is to the right of Geeta

**6. Which of the following combi- nations is not as per the instru- cted sitting arrangement?**
a) Geeta, Farooq, Lata
b) Ali, Champa, Tilak
c) Hari, Lata, Tilak
d) Farooq, Niti, Ali
e) Hari, Geeta, Farooq

**7. Which of the following state- ments are correct?**
**I.** Ali is on Champa's right
**II.** Lata is on Tilak's left
**III.** Farooq is between Niti and Geeta
1) I 2) II 3) III 4)

**Answers(5-7):**
**Male members:**
Ali, Tilak, Hari and Farooq
**Female members:**
Geeta, Lata, Champa and Niti.
From the given data the seating arrangement of the 4 couples is as follows.




**5. Ans:** c.
From the above arrangement, it is clear that Champa and Geeta are exactly opposite.

**6. Ans:** a.
Geeta, Farooq, Lata are not seated in this order.

**7. Ans:** e.
From the above arrangement, it is clear that Ali is on Champa's right, Lata is on Tilak's left and Farooq is between Niti and Geeta.

***Directions(Q.8-12):*** **Read the following information carefully and answer the questions.**

- Six friends P,Q,R,S,T and U are members of a club and play a different game of Football, Cricket, Tennis, Basket ball, Badminton and Volleyball.
- 'T' who is taller than 'P' and 'S' plays Tennis.
- The tallest among them plays Basketball
- The shortest among them plays Volleyball
- 'Q'&'S' neither plays Volleyball nor Basketball
- 'R' plays Volleyball
- 'T' is between Q who plays Football and 'P' in order of height

**8. What does 'S' play?**
a) Football
b) Either cricket or Badminton
c) Cricket d) Badminton
e) None of these

**9. Who among them is taller than 'R' but shorter than P?**
a) T b)Data inadequate
c) Q d) U
e) None of these

**10. Which of the following state- ments is not true?**
a) 'T' is taller than 'R'
b) 'U' is taller than 'Q'
c) 'P' is shorter than 'R'
d) 'Q' is taller than 'S'
e) 'S' is taller than 'P'

**11. Who among the following plays Basketball?**
a) S b) U c) Q d) K
e) None of these

**12. Who will be at the third place if they are arranged in descen- ding order of their height?**
a) T b) Q
c) P d) S
e) None of these

**Answers(8-12):** From the given information, it is clear that 'R' plays Volleyball, 'T' plays Tennis and 'Q' plays Football. 'S' plays either Cricket or Badminton.
Order of Heights
Q>T>P and T>P&S
⇒ Q>T>P> S>P
(∴R is the shortest)
The tallest person shall plays Basketball, so it is only 'U' who can play Basketball. Hence 'P' also plays either Cricket or Badminton. Tabulating the above information...

| Name | Game | Rank in Height |
|---|---|---|
| U | Basketball | 1 |
| Q | Football | 2 |
| T | Tennis | 3 |
| P } | Cricket & } | 4 |
| S } | Badminton } | 5 |
| R | Volley ball | 6 |

**8. Ans:** b.
'S' plays either cricket or Badminton

**9. Ans:** e.
'S' is taller than 'R' but shorter than 'P'

**10. Ans:** c.
From the above table, it is clear that 'P' is taller than 'R'

**11. Ans:** b.
'U' Plays Basketball.

**12. Ans:** a.
From the table, it is clear that 'T' is third from top if they are arranged in descending order.

***Directions(Q.13):*** **Persons X,Y,Z and Q live in red, green, yellow and blue coloured houses not necessarily in the same order. 'Z' lives in a yellow house. The green house is adjacent to the blue house. 'X' does not live adjacent to 'Z'. The yellow house is in between the green and red houses. The colour of the house X lives in is _______**
a) blue b) green
c) red d) can't be determined

**Ans:** a.
From the given information, Z lives in a yellow house, Which is in between green and red houses. and also 'X' is not adjacent to 'Z'. Therefore 'X' lives in blue house.

***Directions(Q.14):*** Five persons with names P, M, U, T and 'X' live separately in A palace, a hut, a fort, a house, a hotel. Each one likes two different colours from among the Blue, Black, Red, Yellow, Green. 'U' likes red and blue. 'T' likes black. The person living in a palace does not like black or blue. 'P' likes blue and red. 'M' likes yellow. 'X' lives in a hotel.

**14. 'M' lives in a ———?**
a) hut b) fort
c) palace d) house

**Ans:** c.
Given information can be tabulated as follows.

| Person: | U | T | P | M | X |
|---|---|---|---|---|---|
| Colours: | Red/ Blue | Black | Blue/ Red | Yellow | – |

It is given that the person living in palace does not like black or blue. so U, T and P cannot live in palace. Also it is given that 'X' lives in a hotel. Therefore the only person left over is 'M' and he lives in palace..

# పంచదార మిల్లులు అధికంగా ఉన్న రాష్ట్రం?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

**జనరల్ స్టడీస్**

**జాగ్రఫీ**

## భారతదేశంలో పారిశ్రామిక రంగం

భారతదేశంలో భారీ పరిశ్రమల స్థాపన 19వ శతాబ్దం రెండో అర్ధ భాగం నుంచి ప్రారంభమైంది. అదే సమయంలో దేశంలో రైల్వేల నిర్మాణాన్ని చేపట్టడం, బ్రిటిష్ పెట్టుబడిదారులు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి సుముఖత వ్యక్తం చేయడం, కోల్‌కతా, మద్రాసు, ముంబై ప్రెసిడెన్సీల్లో యూనివర్సిటీల స్థాపన తదితరాలు దీనికి దోహదం చేశాయి.

ముడి పదార్థాల స్వభావం ఆధారంగా పరిశ్రమలను 3 రకాలుగా వర్గీకరించవచ్చు. అవి:

1) వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు
2) అటవీ ఆధారిత పరిశ్రమలు
3) ఖనిజ ఆధారిత పరిశ్రమలు

**ఆధునిక యుగంలో దేశ ప్రగతి, ఆర్థికాభివృద్ధి పరిశ్రమలపైనే ఆధారపడి ఉందని చెప్పవచ్చు. పారిశ్రామికాభివృద్ధి అనేది పరిశ్రమల స్థాపనకు కావాల్సిన అనువైన స్థలాల ఎంపిక, ముడి పదార్థాల లభ్యత, మార్కెట్ సౌకర్యాలు, పెట్టుబడుల లభ్యత, నాణ్యమైన, తక్కువ వేతనాలతో లభ్యమయ్యే కార్మికులు, రవాణా సౌకర్యాలు, విద్యుత్ లభ్యత లాంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది.**

## వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు

### ఎ) వస్త్ర (జౌళి) పరిశ్రమ

జౌళి అనేది విస్తృతమైన పదం. ఇందులో నూలు వస్త్ర పరిశ్రమ, జనపనార, ఉన్ని, పట్టు, సింథటిక్ వస్త్ర పరిశ్రమలు వస్తాయి.

**నూలు వస్త్ర పరిశ్రమ:** దేశంలో నూలు వస్త్ర పరిశ్రమ అతి పురాతనమైన, అతిపెద్ద వ్యవస్థీకృత పరిశ్రమ. ఇది ఎక్కువ మంది శ్రామికులకు ఉపాధి కల్పిస్తోంది. ఇందులో 45 మిలియన్ల శ్రామికులు పని చేస్తున్నారు. దేశంలో మొదటిసారిగా నూలు మిల్లును 1818లో కోల్‌కతా సమీపంలోని 'ఫోర్‌గ్లాస్టర్'లో ఏర్పాటు చేశారు. మొట్టమొదటి అధునాతన నూలు వస్త్ర పరిశ్రమను 1854లో పార్శీ పెట్టుబడిదారుల సహాయంతో ముంబైలో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ప్రపంచంలో నూలు వస్త్రాల ఉత్పత్తిలో చైనా, అమెరికా, భారత్ వరుసగా మొదటి 3 స్థానాల్లో ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో నూలు వస్త్రాల ఉత్పత్తికి ముంబై ప్రధాన కేంద్రంగా ఉంది. అందువల్ల ముంబైని 'మాంచెస్టర్ ఆఫ్ ఇండియా'గా పిలుస్తారు. అహ్మదాబాద్, కోయంబత్తూర్ తర్వాతి స్థానంలో ఉన్నాయి.

**ముంబై నూలు వస్త్రాల ఉత్పత్తికి ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చెందడానికి దోహదపడిన అంశాలు:**

- పత్తి పండే నల్లరేగడి భూములు ముంబై పరిసరాల్లో అధికంగా ఉండటం.
- తేమతో కూడిన వాతావరణం.
- తక్కువ వేతనాలతో కార్మికులు లభ్యమవడం.
- నిరంతర విద్యుత్ సరఫరా.
- పెట్టుబడులు లభించడం.
- రోడ్డు, రైల్వే మార్గాల ద్వారా ముంబై దేశంలోని ఇతర నగరాలతో బాగా అనుసంధానించి ఉండటం.
- ఓడరేవు సౌకర్యాలు ఉండటం.

దేశంలో నూలు వస్త్రాల ఉత్పత్తి ఎక్కువగా మరమగ్గాల ద్వారా జరుగుతోంది. తర్వాత స్థానాల్లో చేనేత, మిల్ సెక్టార్‌లు ఉన్నాయి. దేశంలో మరమగ్గాలు ఎక్కువ సంఖ్యలో మహారాష్ట్రలో ఉండగా, తర్వాత స్థానంలో తమిళనాడు ఉంది. గుజరాత్‌లో మిల్ సెక్టార్‌లో నూలు వస్త్రాల ఉత్పత్తి ఎక్కువగా ఉంది.

**జనుము వస్త్ర పరిశ్రమ:** దేశంలో మొదటి జనుము వస్త్ర పరిశ్రమను 1855లో కోల్‌కతా సమీపంలోని శ్రీరాంపూర్ వద్ద ఉన్న 'రిష్రా' అనే ప్రదేశంలో ఏర్పాటు చేశారు. దేశంలో జనుము వస్త్ర పరిశ్రమ ప్రధానంగా పశ్చిమ బెంగాల్‌లోని 'హుగ్లీ' నదీపరీవాహక ప్రాంతంలో కేంద్రీకృతమై ఉంది.

దేశంలో జనుపనార మిల్లులు ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు వరుసగా పశ్చిమబెంగాల్. ఆంధ్రప్రదేశ్ (విజయనగరం జిల్లా), బిహార్, ఉత్తర ప్రదేశ్. ప్రపంచంలో జనుము వస్త్రాల ఉత్పత్తిలో భారత్ మొదటి స్థానంలో ఉంది. ఎగుమతుల్లో బంగ్లాదేశ్ తర్వాత రెండో స్థానంలో ఉంది.

**హుగ్లీ బేసిన్‌లో జనుపనార మిల్లులు కేంద్రీకృతం కావడానికి కారణాలు:**

- ఈస్ట్ ఇండియా కంపెనీ ద్వారా బ్రిటిష్ వర్తకులు ముందే కోల్‌కతా రావడం.
- హుగ్లీ పరీవాహకంలో జనుము పంటకు అనువైన నేలలు, వ్యవసాయ సంబంధిత శీతోష్ణస్థితి, రుతువులు అనుకూలంగా ఉండటం.
- జనుపనారను శుద్ధి చేయడానికి కావాల్సినంత నీటి లభ్యత ఉండటం.
- హుగ్లీ జలమార్గం ద్వారా జనుము ఉత్పత్తి ప్రాంతాలను మిల్లులతో కలిపే సౌకర్యం ఉండటం.
- తేమతో కూడిన వాతావరణం.
- ఎగుమతులకు కోల్‌కతా రేవు అనుకూలంగా ఉండటం.
- కార్మికులు చౌకగా లభ్యమవడం.
- రాణీగంజ్, ఝరియా బొగ్గు గనుల నుంచి బొగ్గు; దామోదర వ్యాలీ కార్పొరేషన్ నుంచి విద్యుత్తు చౌకగా అందుబాటులో ఉండటం.

**జనుము సంబంధిత ముఖ్యమైన ఉత్పత్తులు:** గోనె సంచులు, కన్వాస్, ప్యాక్‌సీట్లు, జూట్ వెచ్చింగ్, గోనెగుడ్డ, తాళ్లు, రంగులు, తివాచీలు, టార్పాలీన్లు మొదలైనవి. జనుప నార, దాని ఉత్పత్తుల ద్వారా పెద్ద మొత్తంలో విదేశీ మారక ద్రవ్యం లభ్యమవుతోంది. అందువల్ల దీన్ని 'గోల్డెన్ ఫైబర్ ఆఫ్ ఇండియా'గా పేర్కొంటారు.

**ఉన్ని వస్త్ర పరిశ్రమ:** దేశంలో మొదటి ఉన్ని వస్త్ర పరిశ్రమను 1876లో 'కాన్పూర్'లో ఏర్పాటు చేశారు. దీనికి కారణం ఇది బ్రిటిష్ ఇండియన్ ఆర్మీ ప్రధాన స్థావరంగా ఉండేది. ప్రస్తుతం ఉన్ని వస్త్రాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం పంజాబ్. గురుదాస్‌పూర్, లూధియానా, అమృత్‌సర్ ప్రాంతాల్లో ఉన్ని వస్త్రాలను అధికంగా ఉత్పత్తి చేస్తున్నారు. ఉన్ని ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లోని గద్దీలు, ఉత్తరాఖండ్‌లోని గుజ్జార్లు, జమ్ము-కశ్మీర్‌లోని బేకర్స్ వాల్స్ పెంచే గొర్రెలకు చెందిన ఉన్ని.. ఉత్పత్తి కేంద్రాలకు అధికంగా సరఫరా అవుతోంది. కానీ, దేశంలో ఉన్ని వస్త్ర పరిశ్రమ అనుకున్న స్థాయిలో అభివృద్ధి చెందలేదు. దీనికి కారణాలు..

1. దేశంలో శీతాకాల నిడివి తక్కువగా ఉండటం.
2. దేశంలో ఉత్పత్తి అయ్యే ఉన్నికి నాణ్యత తక్కువ ఉంది. అందువల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ ఉన్ని వస్త్రాలకు గిరాకీ తక్కువగా ఉంది.

**పట్టు వస్త్ర పరిశ్రమ:** దేశంలో మొదటిసారిగా పట్టు వస్త్ర పరిశ్రమను 1932లో పశ్చిమ బెంగాల్‌లోని 'హౌరా' వద్ద స్థాపించారు.

పట్టు వస్త్రాల ఉత్పత్తిలో చైనా ప్రథమ స్థానంలో ఉంది. భారత్ రెండో స్థానంలో ఉంది. భారతదేశంలో మాత్రమే 4 రకాల పట్టును (మల్బరీ, టస్సార్, ఎరి, ముగ) ఉత్పత్తి చేస్తున్నారు. దేశంలో పట్టు వస్త్రాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం కర్ణాటక. పశ్చిమ బెంగాల్ రెండో స్థానంలో ఉంది.



**సింథటిక్ పరిశ్రమ:** 'పాలిమెరైజేషన్' ప్రక్రియ ద్వారా వృక్షాల సెల్యులోజ్ నుంచి సింథటిక్ దారాలను తీస్తారు. వాటి నుంచి సింథటిక్ వస్త్రాలను తయారు చేస్తారు. రేయాన్, నైలాన్, పాలిఎస్టర్, టెర్రీకాటన్ మొదలైనవి సింథటిక్ వస్త్రాలు. ప్రపంచంలో ఈ వస్త్రాల ఉత్పత్తిలో యూఎస్ఏ ప్రథమ స్థానంలో ఉంది. భారత్‌లో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉంది.

**సింథటిక్ వస్త్రాల ఉత్పత్తి కేంద్రాలు:**

1. రేయాన్ యూనిట్లు: కేరళలో 'రేయానో పురం', తెలంగాణలోని కాగజ్‌నగర్.
2. నైలాన్ యూనిట్లు: రాజస్థాన్‌లోని కోట, మహారాష్ట్రలోని పింప్రీ, ముంబై.
3. పాలిఎస్టర్ యూనిట్లు: ముంబై, థానే, అహ్మదాబాద్.

### బి) పంచదార పరిశ్రమ

దేశంలో రెండో అతిపెద్ద వ్యవసాయ ఆధారిత పరిశ్రమ ఇది. సుమారు 4 లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది. దేశంలో మొదటిసారిగా పంచదార పరిశ్రమను 1840లో డచ్‌వారు బిహార్‌లో స్థాపించారు. పంచదార, దాని ఉప ఉత్పాదితాలైన బెల్లం, ఖండసారిలను కలుపుకుంటే భారతదేశం పంచదార పరిశ్రమలో ప్రపంచంలోనే ప్రథమస్థానంలో ఉంది.

చక్కెర పరిశ్రమకు ప్రత్యేకంగా ఇంధనం అవసరం లేదు. ఈ పరిశ్రమలో తయారయ్యే ఉప ఉత్పాదితమైన బగస్సీని ఇంధనంగా ఉపయోగించుకోవచ్చు. ఈ బగస్సీని ఉపయోగించి తణుకులోని ఆంధ్రా సుగర్స్‌లో రాకెట్లలో ఉపయోగించే ఇంధనాన్ని తయారు చేస్తున్నారు. మొలాసిస్‌ను ఉపయోగించి చాక్లెట్లను తయారు చేస్తున్నారు. దేశంలో పంచదార మిల్లులు ఎక్కువగా ఉత్తర ప్రదేశ్‌లో (81) ఉన్నాయి. మహారాష్ట్ర (68), కర్ణాటక (32), తమిళనాడు (22) తర్వాతి స్థానంలో ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో పంచదార ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం మహారాష్ట్ర. తర్వాత స్థానంలో ఉత్తరప్రదేశ్ ఉంది. పంచదార ఉత్పాదకత దక్షిణ భారత రాష్ట్రాల్లోనే ఎక్కువగా ఉంది. దీనికి కారణాలు..

1. చెరకు ఉష్ణమండల పంట. దక్షిణ భారత రాష్ట్రాల్లో దానికి తగిన శీతోష్ణస్థితులు ఉన్నందువల్ల ఇక్కడ ఉత్పాదకత ఎక్కువగా ఉంది.
2. దక్షిణ భారత రాష్ట్రాల్లో పండే చెరకులో సుక్రోజ్ శాతం ఎక్కువగా ఉంటుంది.
3. దక్షిణాదిలో చెరకు క్రషింగ్ సీజన్ (అక్టోబర్ – జూన్) ఎక్కువగా ఉంది. ఇది ఉత్తరాది రాష్ట్రాల్లో నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు మాత్రమే ఉంది.

## అటవీ ఆధారిత పరిశ్రమలు

**కాగితం పరిశ్రమ:** దేశంలో మొదటి కాగితం పరిశ్రమను 1832లో కోల్‌కతా సమీపంలో 'షెరంపూర్'లో ఏర్పాటు చేశారు. మొదటి అధునాతన కాగితపు పరిశ్రమ (రాయల్ బెంగాల్ పేపర్ మిల్)ను 'బాలిగంజ్'లో 1870లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కాగితం ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం మహారాష్ట్ర.

**కాగితం తయారీలో ఉపయోగించే ముడి పదార్థాలు:**

కొయ్యగుజ్జు, సబాయ్, సలాయ్, వెదురు, ఎలిఫెంట్ లాంటి గడ్డిజాతులు, రాగులు, వృథా కాగితం. కర్ణాటకలోని బెళగొళలో కాగితపు పరిశ్రమలో బగస్సీ (చెరకు పిప్పి)ని ఉపయోగించి కాగితాన్ని తయారు చేస్తున్నారు.

**కాగితపు ఉత్పాదితాల తయారీ కేంద్రాలు:**

1. మధ్యప్రదేశ్‌లోని దేవాస్, హోసంగాబాద్ యూనిట్లలో కరెన్సీ పేపర్‌ను తయారు చేస్తున్నారు.
2. 1981లో మొదటిసారిగా న్యూస్‌ప్రింట్ కాగితాన్ని ఉత్పత్తి చేసే యూనిట్‌ను మధ్యప్రదేశ్‌లోని నేపానగర్‌లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం దేశంలో న్యూస్ ప్రింట్ తయారీ యూనిట్లు 26 ఉన్నాయి.

# The name Touhou is coined by..

**BANK EXAMS**

**ENGLISH**



1. God helps those_______help themselves.
1) Whom 2) which
3) them 4) who

2. His character is different _______ yours.
1) With 2) for
3) from 4) at

3. The old mother advised her sons to live together in peace. (Change into Direct speech)
1) The old mother said, "her sons live together in peace."
2) "Live together in peace", said the old mother.
3) The old mother said, "My dear sons, live together in peace."
4) The old mother said, "live together in peace sons."

4. Work hard _______ you should fail.
1) unless 2) as if
3) although 4) lest

5. I am obliged to you _______ your kindness.
1) for 2) upon 3) of 4) with

6. They robbed him _______ his money.
1) with 2) from
3) for 4) of

7. I gave her a rupee. (Change into Passive)
1) A rupee was given to her by me.
2) She gave a rupee to me.
3) She was gave a rupee to her.
4) I was given a rupee.

8. Let the doors be shut. (Change into Active)
1) Somebody be shut the doors.
2) He will shut the doors.
3) He may shut the doors.
4) Shut the doors.

9. Please try_______. (Use an appropriate word to fill the blank)
1) to help 2) in helping
3) helping 4) for help

10. Which sentence is correct?
1) He has gone to Mumbai last Monday.
2) They go to school by foot.
3) Neither Aruna nor Amita are present.
4) The sweets were distributed between the children.

11. She seldom makes a mistake. The sentence which is similar in meaning is_______
1) She rarely makes a mistake.
2) She regularly makes a mistake.
3) She often makes a mistake.
4) She was doing mistakes on and off.

12. _______ cotton of Egypt is superior to that of _______ India.
1) the, the 2) the, a
3) a, the 4) the, no article

13. Health is better than _______ wealth.
1) a 2) an 3) the
4) no article

14. Raghu loves music. (Use an appropriate question tag)
1) Is he? 2) Isn't raju?
3) doesn't he? 4) Haven't he?

15. They will come with you to the restaurant _______?
1) will they 2) does they
3) won't they 4) doesn't they

16. Her short hair <u>accentuated</u> her. The underlined word means
1) emphasized 2) heightened
3) shortened 4) minimized

17. He has ants in pants, means
1) he is happy
2) he is sad
3) he is excited
4) he is disappointed

18. Which of the sentence is correct?
1) "Raju went to a movie", Ramani said.
2) Ramani said "raju gone to a movie?"
3) "raju going to movie" Ramani said
4) Ramani said, "Raju see a movie?"

19. Identify the sentence with correct use of punctuation
1) Alexander the conqueror of the world began to weep.
2) Alexander, the conqueror of the world, began to weep.
3) alexander the conqueror of the world began to weep
4) Alexander the conqueror, of the world began to weep

20. The noise drove him mad. The structure of the sentence is
1) S + V + object + complement
2) S + V + O1 + O2
3) S + V + IO
4) S + V + O

21. Identify the silent letters in 'fight'
1) f, t 2) f, h, g
3) h, g 4) g, i, t

22. 'Dear' can be used in _______
1) formal letters
2) semi formal letters
3) personal letters
4) all the above

23. Subject line is not mandatory in _______
1) formal letters
2) letters of complaint
3) personal letters
4) letter to the editor

24. His performance was <u>abysmal</u>. The opposite of the underlined word is _______
1) terrible 2) sad
3) tremendous 4) appreciable

25. The agitating workers have decided to_______their strike.
1) call in 2) call on
3) call upon 4) call off

26. The college's geology department has a large <u>rock</u> collection. The parts of speech of the underlined word is _______
1) adjective 2) verb
3) noun 4) pronoun

27. I want to go <u>now</u>. The parts of speech of the underlined word is-_______
1) pronoun 2) preposition
3) conjunction 4) adverb

28. We need a house to live in. (Change into complex sentence)
1) We need a house where we can live in.
2) We need a house can live in.
3) We need a house where we can live on.
4) We need a house and we can live.

29. Investigation is a word with _______ syllables.
1) Two 2) Three
3) Four 4) Five

30. /d3 / sound is present in
1) jam 2) again
3) glass 4) mega

31. /al/ sound is present in
1) bay 2) eye 3) Bat 4) Bond

32. The jigsaw puzzle kept the children <u>frenzied</u>. The underlined word means
1) hyperactive 2) dull
3) Surprised 4) Comedy

**Passage**

About a hundred and thirty years ago, people at Waikanae, north of Wellington, saw great numbers of strange birds. They were little green birds with a white ring of feathers around their eyes. Scientists soon found out that these birds had come all the way across the Tasman Sea by very strong winds. The Maoris called the new bird "tauhou", word for "stranger". Today they are also known as wax-eyes, white-eyes, or silver-eyes. Because they can eat all sorts of food, and because they can live in many different kinds of places, wax-eyes have increased in numbers. They are now found all over New Zealand – along the coasts, round the islands, in scrub, in tussock country, in the bush, on farms and in city gardens. There are probably more wax-eyes in New Zealand than any other kind of bird. Usually, you see them in groups, hopping very quickly through bushes and trees. They make a high twittering noise most of the time as they work along, eating insects, nectar and berries. Their noise may help them to recognize each other and to keep the group together.

33. Which birds are more in number in New Zealand?
1) Tauhou 2) green eyes
3) garden birds 4) strange birds

34. The name Touhou is coined by
1) Newzealand
2) scientists
3) people
4) Maoris

35. How did the birds travel?
1) Across the gardens
2) Through the bushes
3) Eating nectar
4) By strong winds

36. They keep together in group through_______
1) Noise 2) trees
3) farms 4) bushes

37. The antonym of recognize is
1) familiar 2) identify
3) classify 4) forget

38. Mind your own business.
1) a statement 2) request
3) interrogation 4) order

39. Identify the correct spelt word from the following
1) parsel 2) parsil
3) perceal 4) parcel

40. The police arrived. The crowd dispersed. The sentence which is similar in meaning is
1) The police dispersed the crowd.
2) The crowd dispersed the police.
3) The police having arrived, the crowd dispersed.
4) Upon arrival the crowd dispersed.

## Key

| | | | |
|---|---|---|---|
| 1) 4; | 2) 3; | 3) 3; | 4) 4; |
| 5) 1; | 6) 4; | 7) 1; | 8) 4; |
| 9) 1; | 10) 3; | 11) 1; | 12) 4; |
| 13) 4; | 14) 3; | 15) 3; | 16) 1; |
| 17) 3; | 18) 1; | 19) 2; | 20) 1; |
| 21) 3; | 22) 4; | 23) 3; | 24) 1; |
| 25) 4; | 26) 1; | 27) 4; | 28) 1; |
| 29) 4; | 30) 1; | 31) 2; | 32) 1; |
| 33) 1; | 34) 4; | 35) 4; | 36) 1; |
| 37) 4; | 38) 4; | 39) 4; | 40) 3. |

# విద్య, ఉద్యోగ సమాచారం

## బీఈసీఐఎల్, న్యూఢిల్లీలో వివిధ ఉద్యోగాలు

న్యూఢిల్లీలోని బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బీఈసీఐఎల్) ఒప్పంద ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 03
- **పోస్టుల వివరాలు:** యంగ్ ప్రొఫెషనల్–ఇంటర్నేషనల్ ట్రేడ్–01, యంగ్ ప్రొఫెషనల్ –ఫైర్స్ అండ్ ఈవెంట్స్–01, రిసెప్షనిస్ట్ కమ్ ఆఫీస్ అసిస్టెంట్–01.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ స్కిల్స్, ఉద్యోగానుభవం ఉండాలి.
- **వయసు:** యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టుకు 25 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి. రిసెప్షనిస్ట్ కమ్ ఆఫీస్ అసిస్టెంట్‌కు 30 ఏళ్లు మించకూడదు.
- **వేతనం:** నెలకు యంగ్ ప్రొఫెషనల్–ఇంటర్నేషల్ ట్రేడ్‌కు రూ.42,595 నుంచి రూ.52,595, యంగ్ ప్రొఫెషనల్–ఫైర్స్ అండ్ ఈవెంట్స్‌కు రూ.28,959 నుంచి రూ.38,959, రిసెప్షనిస్ట్ కమ్ ఆఫీస్ అసిస్టెంట్‌కు రూ.25,322.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, స్కిల్ టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తును బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బీఈసీఐఎల్), బీఈసీ ఐ ఎల్ భవన్, సెక్టార్–62, నోయిడా (ఉత్తరప్రదేశ్) చిరునామకు స్పీడ్ పోస్ట్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపించాలి.
- **దరఖాస్తులకు చివరితేది:** 06.06.2025.
- వెబ్‌సైట్: https://www.becil.com

## బీఐఆర్ఏసీలో అసోసియేట్ కన్సల్టెంట్ పోస్టులు

ఢిల్లీలోని బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్(బీఐఆర్ఏసీ).. ఒప్పంద ప్రాతిపదికన అసోసియేట్ కన్సల్టెంట్ (టెక్నికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 03. –వేతనం: నెలకు రూ.75,000.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పీహెచ్‌డీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి. –వయసు: 10.06.2025 నాటికి 45 ఏళ్లు ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
- **దరఖాస్తులకు చివరితేది:** 10.06.2025.
- వెబ్‌సైట్: https://birac.nic.in

Edited, Printed, Published, Owned by Kadapala Mallikarjuna Rao, D.No. : 2-137, Ambedkar Colony, Narpala(M) Ananthapuram (D). A.P.515425, Printed at Ritik Printers, D.No. : 2-137, Ambedkar Colony, Narpala(M), Ananthapuram(D), A.P.515425, Editor : Kadapala Mallikarjuna Rao, RNI No.APTEL/2017/71616, Cell : 8520000806 Email : anantha.atp123@gmail.com